RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 31 జూలై 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:51

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు**

**నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటి, మార్కెట్ యార్డులో మండల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేసిన మంత్రి పొంగులేటి**







**నేలకొండపల్లి ప్రతినిధి జూలై 30 (ప్రజాబలం)** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు అనంతరం నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణ లో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రతి రోజు పేదల ముఖంలో చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మి లుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ హయాంలో లక్ష మంది మహిళలను లక్షాధికారులు చేస్తామనీ మాట ఉండేదని, ప్రస్తుతం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోయిన ఆర్థిక సంవత్సరంలో సున్నా వడ్డీతో 25 వేల కోట్ల రూపాయలు 65 లక్షల మంది మహిళ సంఘాల మహిళలకు అందించామని అన్నారు. గడిచిన 4 నెలల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం సున్నా వడ్డీ క్రింద 855 కోట్లు మహిళా సంఘాలకు విడుదల చేశామని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో మహిళ శక్తి సంబరాలు నిర్వహిస్తూ సున్నా వడ్డీ సొమ్ము చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల్లో చేరే వయస్సును కనీస వయస్సు 15 సంవత్సరాలు

మిగతా 2లో




# బీజేపీ రాష్ట అధ్యక్షుడు వ్యవసాయం మీద అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు..

**ఎరువుల పంపిణీ ఎలా జరుగుతుందో తెలియని రామచంద్రరావు గారు బీజేపీ అధ్యక్షుడు ఎలా అయ్యారు**

**రాష్ట్రానికి తగినంత ఎరువులు ఇవ్వాలని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తి చేశారు..**

**రావాల్సిందాని కన్నా తక్కువగా ఎరువులు రావడం వల్లే రాష్ట్రంలో ఇబ్బందులు**

**ఎరువుల లోటు పై రాష్ట్ర ప్రభుత్వం ను బధనం చేయడం కంటే బిజెపి అధ్యక్షుడు మీ కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రైతుల ఇబ్బందులు తొలగించండి - మంత్రి పొన్నం ప్రభాకర్**



రాష్ట్రాలకు ఎరువుల సరఫరా ఎక్కడ నుండి వస్తుంది ఎవరు చేస్తారు అని అవగాహన కూడా లేకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు గారు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఎరువులు రాష్ట్రాల్లో తయారు అయినప్పటికీ అవి రాష్ట్రాల అవసరాల మేరకు తగిన సరఫరా పూర్తిగా కేంద్రం పరిధిలో ఉంటుందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా ఎరువులు డిమాండ్ కి తగిన విధంగా సప్లై లేకపోవడం వల్లే రాష్ట్రంలో రైతులకు కొంత మేర ఎరువుల ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.

తెలంగాణ కు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. ఇప్పటి వరకు 12.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఇప్పటి వరకు తెలంగాణ కి వచ్చిన యూరియా వివరాలు చూసినట్లయితే

.ఏప్రిల్ 2025 లో 1.70 LMT యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 1.21 LMT మాత్రమే సరఫరా చేయబడింది (29%లోటు)

.మే 2025 లో 1.60 LMT యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 0.88 LMT మాత్రమే సరఫరా చేయబడింది (45% లోటు)

.జూన్ 2025 లో 1.70 LMT యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 0.98 LMT మాత్రమే సరఫరా చేయండి (42 % లోటు)

.జూలై 1.60 LMT యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 1.28 LMT యూరియా సరఫరా మాత్రమే జరిగింది (20% లోటు)

ఈ సంవత్సరంలో మొత్తం ఏప్రిల్ నుండి జూలై వరకు 6.60లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రణాళిక చేయబడగా 4.35 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేయబడింది ఇంకా 2.25 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది.

నెలవారి సరఫరా లోటు పై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈనెల 8 వ తేదీన కేంద్ర రసాయన ఎరువుల శాఖ మంత్రి గారిని కలసి తెలంగాణ ఎరువుల సరఫరా లోటు పై విజ్ఞప్తి చేశారు. మా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు కేంద్ర ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్లి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రోజువారి యూరియా అమ్మకాలు సగటున 10 వేల - 13 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉన్నాయి..

ఇప్పటి వరకు తెలంగాణకు వచ్చిన యూరియా 4.35 లక్షల మెట్రిక్ టన్నులు అయితే బీజేపీ అధ్యక్షులు 12.02 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. రైతుల విషయంలో రాజకీయాలు మాని కేంద్ర ప్రభుత్వంతో కేంద్ర మంత్రులు ,రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సంప్రదింపులు జరిపి రైతగానికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

ప్రజా పాలన ప్రభుత్వంలో తెలంగాణ రైతాంగానికి ఇబ్బందులు లేకుండా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎరువుల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# ప్రజాబలం

31 జూలై 2025 గురువారం


## అమానవీయం-కులదురహంకారం

ఇప్పుడు కులం ఎక్కడుంది? అనే వాళ్లకి జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలో 17జులై 2025న హత్యగావించబడ్డ నేతకాని కులానికి చెందిన సల్లూరి మల్లేష్ హత్య తిరుగులేని సమాధానంగా నిలుస్తున్నది. అంతేకాదు కులవ్యవస్థ సహజ లక్షణమైన నిమ్నోన్నతాల భేదభావం మనుషులను పశుతుల్యులుగా ఎలా మార్చగలదో, మానవత్వం కన్నా పరువు ప్రతిష్టలే విలువైనవన్న వికృత ఆలోచనలు మనుషుల బుర్రల్లో తిష్టవేస్తే ఏం జరగగలదన్న దానికి ఈ సంఘటనే తిరుగులేని ఉదాహరణ. దీనిపై ప్రశ్నలకు, సందేహాలకు సమాధానంగా నిలవడంలో మొదటిది మాత్రం కాదు, చివరిది కూడా కాకపోవచ్చు. సల్లూరి మల్లేష్ షెడ్యూల్డ్ కులమైన నేతకాని కులానికి చెందిన, ఇంటర్ వరకు మాత్రమే చదువుకున్న యువకుడు. తను స్వయంగా ట్రాక్టర్లను, దోజర్లను, హార్వెస్టర్లను అద్దెకు తీసుకొని గ్రామంలో అవసరం ఉన్నవాళ్లకి వాటితో పనిచేసి పెట్టి పొట్టపోసుకుంటున్నాడు. ఇలా స్వశక్తితో ఉపాధి కల్పించుకుని ఒక గౌరవప్రదమైన స్థానంలో ఉన్నాడు. ఇతనికి అదే గ్రామంలో మున్నూరు కాపు కులస్తుడైన నైనాల రాజిరెడ్డి కూతురితో ఏర్పడిన స్నేహం ప్రేమగా మారింది. ఇది రెండేండ్లపాటు సజావుగానే సాగింది.ఇంట్లో పెద్దలకి తెలిసిన తర్వాత కష్టాలు మొదలయ్యాయి. సహజంగానే నిచ్చెల మెట్ల కులవ్యవస్థలో మధ్య స్థాయిలో ఉన్న అమ్మాయి అట్టడుగున ఉన్న అబ్బాయికి మధ్య స్నేహాన్ని అమ్మాయి కుటుంబం జీర్ణించుకోలేక పోయింది. మరీ ముఖ్యంగా తండ్రి రాజిరెడ్డికి ఈ వ్యవహారం సుతరాము నచ్చలేదు. 2022లో ఈ ప్రేమ వ్యవహారాన్ని ఇక్కడితో ముగించాలని అమ్మాయి తండ్రి రాజిరెడ్డి, మల్లేష్‌పై తీవ్రంగా దాడిచేసి గాయపరిచాడు. అప్పుడు మల్లేష్ ఫిర్యాదు మేరకు అమ్మాయి తండ్రి రాజిరెడ్డి అతని తమ్ముడు మల్లారెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశాడు. ఇది ఓవైపు నడుస్తుండగానే కొన్నాళ్ల తర్వాత వారి మధ్య ప్రేమ తిరిగి యధావిధిగా కొనసాగింది. ఇది గిట్టని రాజిరెడ్డి అమ్మాయితో బలవంతంగా నాలుగు వేధింపు కేసులు కూడా మల్లేష్‌పై నమోదు చేయించాడు. అమ్మాయి తండ్రి నైనాల రాజిరెడ్డి ఆటో నడుపుకుంటూ ఉంటాడు. ఇరవై గుంటల భూమి మాత్రమే ఉంది. ఆర్థికపరంగా చూస్తే మల్లేష్ కాస్త ఆర్థికంగా బాగానే ఉన్నాడు.ఇక్కడే మనం సమస్యను అర్థం చేసుకోవ డానికి కీలకమైన విషయం గమనించాలి. రాజిరెడ్డి కూటికి పేదవాడైతే కావచ్చు గాని కులానికి కాదు కదా! ఈ కుల దురహంకారం జీర్ణించుకున్న ఆయన పలుమార్లు మల్లేశ్‌ను బెదిరించాడు, ఘర్షణకు దిగాడు. దీనికితోడు పోలీసులు కూడా పక్షపాత వైఖరి అవలంభించి మల్లేశ్ పై రౌడీషీట్ తెరిచారు. ఈ నేపథ్యాన్ని అంతా పరిశీలిస్తే వారిద్దరి పెండ్లికి అడ్డొస్తున్నదేమిటో అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు, కులం. విషయం ఇలా కొనసాగుతుండగా తనపై 2022లో దాడి చేసినందుకుగాను రాజిరెడ్డి అతని సోదరుడు మల్లారెడ్డిలపై మల్లేష్ పెట్టిన ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కేసు ఈ నెల18న మల్లేష్ సాక్షాన్ని నమోదు చేయాల్సిన హియరింగ్ ఉంది. బహుశా అది నమోదైతే తనకు శిక్ష ఖాయమని రాజిరెడ్డి నిశ్చయించుకున్నాడు. రాజిరెడ్డి మల్లేష్‌ను హత్య చేస్తే కూడా అదే శిక్ష పడుతుందని, పైగా ఒకవేళ తన కూతురు మల్లేష్‌ను వివాహం చేసుకుంటే పోయే పరువు, తనకు జరిగే అవమానం కూడా తప్పిపోతుందన్న కుల దురహంకారంతో విచక్షణ కోల్పోయిన రాజిరెడ్డి 17వ తేదీన మల్లేష్‌ను తన సోదరుడు మల్లారెడ్డి, వారి సన్నిహితులు కొందరితో కలిసి విచక్షణారహితంగా కత్తులతో పొడిచి చంపాడు. ఇది విషాదకర ఘటన. అయినప్పటికీ దీన్ని సాధారణంగానే చూసే సమాజం అనేక ప్రశ్నల్ని సంధిస్తున్నది. తనకన్నా పైన ఒకరున్నారన్న దాని కన్నా, తన కంటే కింద ఒకరున్నారన్న విషయం మనిషిని ఇన్ని వేల ఏండ్లుగా ఎలా తృప్తి పరచగలు గుతున్నది? కుల వ్యవస్థ స్వయంచాలితం, స్వయం ఉత్పాదకం కావడానికి ఎలా దోహదపడుతున్నది? పరువు అనే భావన, మనిషి ఆలోచన, చైతన్యాలను ఎలా ఏమార్చగలుగుతున్నది? వారు ఆయా స్థానాల్లో ఉండి వందల ఏండ్లుగా అమలై, తమ జీవితాల్లో భాగమై ఒక సంస్కృతిగా స్థిరపడి వ్యతిరేకించటానికి వీలు లేని ఒక బలవత్తరమైన ఛట్రంలో ఇమిడిపోయి ఉండటం దానికి ప్రధాన కారణం. అందులో నుంచి బయటపడటానికి మార్గం ఏదీ లేక పోవడం వల్ల తమ జీవితాల్లో పేరుకుపోయిన ఒత్తిడిని, పీడనని కింది కులాలపై ప్రయోగించడం ద్వారా రిలీజ్ చేసుకునే నిర్మాణ స్వరూపం ఈ కుల వ్యవస్థలో ఇమిడి ఉండటం మరో అంశం. దీనర్థం ఏమిటంటే కుల వ్యవస్థ ఏ అంచెలో చూసినా ప్రతి అంచ తీవ్రమైన పీడనను పొందుతూ దాన్ని కిందికి నెట్టివేస్తూ తిరిగి కింది నుండి కాస్త రిలీఫ్ పొందుతూ పై వర్గాలకు రిలీఫ్ అందిస్తూ తనను తాను సంతులితం చేసుకోవడం, ఈ విష వలయం నుంచి బయటపడే మార్గాలను మూసివేయడం ఈ వ్యవస్థ దశాబ్దాలపాటు కొనసాగటానికి కారణమైంది, మన్నికైన వ్యవస్థగా ప్రచారం చేసుకోవడానికి వీలు కల్పించింది. సుదృఢమైన ఈ కుల వ్యవస్థ భారతదేశాన్ని ఇన్ని వేల సంవత్సరాలుగా ఒక్కటిగా నిలబెట్టిందని గాంధీ అనగలిగారంటే కారణం ఇదే.ఈ వ్యవస్థ సృష్టించిన పరువు అనే భావన, మానవత్వాన్ని, చైతన్యాన్ని ఏమార్చి, మనుషులు విచక్షణా రహితమైన హింసకు పాల్పడడానికి ఎలా కారణం కాగలుగుతున్నది? అన్న ప్రశ్న మిగిలే ఉంది. మనిషి స్వార్థజీవి అన్న అభిప్రాయానికి జనసామాన్యంలో మాత్రమే కాదు, ఆలోచనపరుల్లో సైతం విస్తృతమైన ఆమోదమే ఉంది. మనుషులు పరువు కోసం చేసే హత్య వల్ల వారికి శిక్ష పడుతుందన్నది తెలిసే ఆ పని చేస్తున్నారు. శిక్ష అనుభవించటం సుఖమేమీ కాదు. సాధారణంగా స్వార్థం అంటే మనిషి సౌఖ్యం కోసం వెంపర్లాడటం, తాను, తన వాళ్లు మాత్రమే సుఖంగా ఉండాలని అనుకోవడం అనే అర్థం చెప్పుకోవచ్చు.అయితే పరువు కోసం లేదా కుటుంబ గౌరవం కోసం పాల్పడే హింస ఆయా వ్యక్తులకు సౌఖ్యాన్ని ఏమి తెచ్చిపెట్టదు, శిక్షలనే తెచ్చిపెడుతుంది. అయినా మనుషులు తమకున్న ఆధిపత్య వైఖరితో కష్టాలను ఎందుకు తెచ్చుకుంటున్నారు? కుల వ్యవస్థ స్వరూపంలో, మానవ స్వభావంలో, ఆచరణలో ఈ వైరుధ్యాన్ని సృష్టించగల నిర్మాణం ఏదైనా దాగి ఉందా? కుల వ్యవస్థలో దాగి ఉన్న హెచ్చుతగ్గుల భావన మనుషులను ముక్కలు ముక్కలుగా నరికి, చీల్చి వేసి ఏకాకులను చేసిన మాట కాదనలేని వాస్తవం. తమ అస్తిత్వాన్ని, తమ స్వేచ్ఛను సమూహపు అస్తిత్వంలో సమూహపు స్వేచ్ఛలో వెతుక్కునే సామాజిక నిర్మాణం ఉండి ఉంటే అందరి మధ్య ఐక్యతకు మానవత్వం ఒక అం తర్లీన సూత్రీకరణగా ఉండేది. కానీ ఈ దేశంలో నిర్మాణంలో ఉన్న కులం మనుషులను పక్కవాళ్లతో ఎటువంటి సంబంధం లేకుండా తమ విశిష్టతను కాపాడుకో వటమే అత్యున్నతమైన జీవిత విధానంగా మారడం. అదే వారి జీవితపు పరమావధిగా భావించే విధంగా ఆలోచన సరళిని రూపొందిం చడం.

## జగన్ లో మార్పు ఏంటో

విజయవాడ, జూలై 30, వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ నేతలతో సమావేశం అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన నుదుటన బొట్టుతో రావడం చాలా మందిని ఆశ్చర్య పరిచింది. పూజల్లాంటివి ఏమైనా చేసిన తర్వాత పురుషులు ఇలా బొట్లు పెట్టుకుంటారు. లేకపోతే ఆలయానికి వెల్లినప్పుడు పెట్టుకుంటారు. ఇతర సందర్భాల్లో పెట్టుకోవడం తక్కువ. కానీ అలా ఆలయానికి లేదా పూజలు చేసి రావడం ఉండదు. అందుకే ఆయన బొట్టు ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించింది. పీఏసీ భేటీలో జగన్ కీలక ప్రకటనలు చేశారు. పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగినా వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చునని తెలిపారు. తగిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చునని కంప్లైంట్ ఆటోమేటిగ్గా మన డిజిటల్ సర్వర్‌లోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫిర్యాదులను పరిశీలిస్తామని.. ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఏదైతే నాటారో అదే చెట్టవుతుందని.. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. పార్టీ సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నా రన్నారు.

## అందోల్ లో మీనాక్షి నటరాజన్ పర్యటనను విజయవంతం చేయాలి

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 30 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమన్వయ సమావేశంలో, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు, మీనాక్షి నటరాజన్, చేపట్టిన పాదయాత్రలో స్వచ్ఛందంగా కార్యకర్తలు వేలాదిగా పాల్గొనాలని సూచించారు, (ఏ ఐ సీ సీ ) తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఆగస్టు 1న, సాయంత్రం 5:00 గంటలకు ఆందోల్,నియోజకవర్గంలో , చేపట్టిన పాదయాత్రతో పాటు 2వ తారీఖున జరిగే శ్రమదానం, పార్టీ కార్యకర్తలతో సమావేశంను, విజయవంతం చేయటానికి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, అధ్యక్షతన సంగారెడ్డి లోని తన నివాసంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో, ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అన్ని విభాగాల శ్రేణులు, స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పార్టీ ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు, ఈ సందర్భంగా మంత్రి దామోదర్



రాజనర్సింహ మాట్లాడుతూ , ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, ప్రజల్లోకి తీసుకెళ్లాలని విస్తృతంగా తీసుకెళ్లాల కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి దామోదర్ నాది నరసింహ కోరారు, ఈ ఆత్మీయ సమన్వయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, అందోల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ తొమ్మిది మండలాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నేతలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు....

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

గరిష్ట వయస్సు 65 సంవత్సరాలకు సవరించామని అన్నారు మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, పెట్రోల్ బంక్, రైస్ మిల్ వంటి వ్యాపారాలలో అవకాశం కల్పిస్తున్నా మని, రైతులు పండించే ధాన్యం కొనుగోలు బాధ్యతలు కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించా మని మంత్రి తెలిపారు గత పాలకులు పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి విమర్శించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేశామని అన్నారు గత పాలకులు 10 ఏళ్ళలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని, మన ఖమ్మం జిల్లాలో 19 వేల 690, పాలేరు నియోజకవర్గంలో 4 వేల 225 నూతనంగా పేదల కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో 62 వేల కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుతో బియ్యం మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు అవుతాయని అన్నారు. రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే తహసిల్దార్ కార్యాలయం లేదా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేస్తుందని, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు అందించడం ద్వారా పేద కుటుంబాలు బాగు పడుతున్నాయని అన్నారు. కొత్త రేషన్ కార్డు వచ్చిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని అన్నారు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా పాలేరు నియోజకవర్గంలో అమలవుతున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ట్రస్టు ద్వారా మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారని తెలిపారు నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు పేద కుటుంబాలకు నూతనంగా రేషన్ కార్డులు అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు చెరువు మాదారం గ్రామంలో 88.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మంద్రాజుపల్లి గ్రామంలో మంద్రాజుపల్లి నుండి కోరట్లగూడెం వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమాల్లో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పరంజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు

### ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్

### ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం

### వెట్టిచాకిరి రాష్ట్ర సదస్సులో..

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ : తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని






మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటుందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆసమానాలు అటవీ రేంజర్ల త్యాగాలు

ప్రకృతిని పరిరక్షించేవారు ఆయుధాలతో కాదు... అడవిలో అడుగులు వేసే నిరాహంకార పాదాలతో, వన్య జీవులను కాపాడే మానవతా హృదయాలతో. అలాంటి అటవీ సంరక్షకులు ు రేంజర్లు ు వారి సేవలకు స్మరణార్థంగా ప్రతి సంవత్సరం జూలై 31న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ రేంజర్ దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం వన రక్షకుల త్యాగాలకు, వారు ఎదుర్కొంటున్న సవాళ్లకు గుర్తింపుగా, భద్రతా హక్కులపై చర్చకు వేదికగా నిలుస్తోంది. 1992లో ఏర్పడిన ఇంటర్నేషనల్ రేంజర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2007 నుంచి ఈ దినోత్సవం నిర్వహించ బడుతోంది. ఇదే తేదీన 1992లో విధిలో ప్రాణాలు కోల్పోయిన యుగాండా రేంజర్‌కు స్మారకంగా జూలై 31ను ఎంచుకున్నారు. అప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా 100కి పైగా దేశాల్లో ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. రేంజర్ పదవిని మామూలుగా అటవీ భద్రతా ఉద్యోగిగా భావించినా... వాస్తవానికి వీరు పర్యావరణ పరిరక్షణకు, జీవవైవిధ్య సంరక్షణకు ముందు వరుసలో నిలిచే యోధులు. వారివల్లే మన అడవులు, వన్య ప్రాణులు, ప్రకృతి వనరులు కాపాడ బడతాయి. వీరు వేటగాళ్లు, అక్రమ కలప స్మగ్లర్లు, అడవిని ఆక్రమించే వారితో రోజూ పోరాడాల్సి వస్తోంది. దట్టమైన అడవులు, కఠిన వాతావరణ పరిస్థితులు, హింసాత్మక ఘటనలు వీరి పని భాగమై పోయాయి. కానీ వీరికి సరైన మౌలిక వసతులు, రక్షణా పరికరాలు, శిక్షణలు చాలా చోట్ల లేవు. ఇలాంటి పరిస్థితుల్లోనూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నారు. గత 15 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా 1,700 మందికి పైగా వన రక్షకులు విధుల్లో ప్రాణాలు కోల్పోయారు. 2023లో ఒక్క ఏడాది లోనే 137 మంది రేంజర్లు మరణించారు, వీరిలో 46 మంది హత్యలు, 22 మంది వాతావరణ ప్రమాదాలు, 19 మంది వన్యప్రాణుల దాడుల్లో ప్రాణాలు విడిచారు. ప్రస్తుతం 105కి పైగా దేశాల్లో 2 లక్షల మంది వన రక్షకులు విధుల్లో ఉన్నారు. వారి ప్రాణాలకు గౌరవంగా పనిచేస్తున్న థిన్ గ్రీన్ లైన్ ఫౌండేషన్  వంటి సంస్థలు వీరి కుటుంబాలకు సహాయ పడుతున్నాయి. భారత దేశం మొత్తం 7,13,789 చదరపు కిలోమీటర్ల అటవీ భూమిని కలిగి ఉండగా, దాదాపు 2.5 లక్షల మంది అటవీ ఉద్యోగులు ఈ విభాగంలో ఉన్నారు. వీరిలో రేంజర్లు, బీట్ గార్డులు, వన్య జీవ పరిరక్షణ అధికారులు ముఖ్యులు. గడచిన 20 ఏళ్లలో 250 మందికి పైగా భారత రేంజర్లు విధుల్లో ప్రాణాలు కోల్పోయారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జారండ్, నాగలాండ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వన రక్షకులు మావోయిస్టు దాడులు, అక్రమ వేటగాళ్ల హింసను ఎదుర్కొన్నారు. 2019లో ఛత్తీస్ గఢ్‌లో ఓ రేంజర్ మావోయిస్టుల పేలుడు బాంబులో మరణించాడు. 2021లో మాధవరావ్ నేషనల్ పార్క్‌లో ఒక జింకను రక్షించేందుకు ప్రయత్నిస్తూ ఓ రేంజర్ మరణించాడు. 2023లో ఒడిశాలోని సింహాచలం అడవిలో అక్రమ వేట నుంచి ప్రాణులను రక్షిస్తూ ఒక మహిళా రేంజర్ ప్రాణాలు కోల్పోయింది. 2024లో తెలంగాణలోని కౌన్సర్ ఫారెస్ట్ రిజర్వులో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు వన రక్షకులపై సామూహిక దాడి జరిగింది. ఈ నేపథ్యంలో రేంజర్లకు ఎదురయ్యే ప్రధాన సవాళ్లు: ఆధునిక టెక్నాలజీ లేమి  ఉూ, డ్రోన్లు, నైట్ విజన్ పరికరాలు లేవు. భద్రతా దుస్తులు, ఆయుధాల లేమి. అల్ప వేతనాలు, రాత్రిపూట పని, మానసిక ఒత్తిడికి గురయ్యే పరిస్థితులు. విధుల్లో గాయపడినా మెరుగైన వైద్యం లేకపోవడం. మరణించిన తర్వాత కుటుంబాలకు సరైన న్యాయం, పరిహారం ఆలస్యంగా రావడం.ఈ నేపథ్యంలో కేంద్ర వనశాఖ, విధుల్లో మరణించిన రేంజర్లకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలన్న ప్రతిపాదన చేసింది. రాష్ట్రాల స్థాయిలో కూడా రేంజర్లకు విశ్రాంతి వసతులు, ఆరోగ్య శిబిరాలు, రక్షణా పరికరాలు, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. వన రక్షకులను సైనికుల్లా గౌరవించాలి. వన యోధుడు పురస్కారం వంటి అవార్డులు ఇవ్వాలి.అటవీ సంరక్షణలో సమాజం భాగస్వామ్యంగా మారాలి. పాఠశాల స్థాయిలో నుంచే వన్యజీవ సంరక్షణపై అవగాహన కల్పించాలి. పర్యాటకులు అటవీ నియమాలను గౌరవించాలి. పౌర సమాజం రేంజర్లకు మద్దతుగా నిలవాలి. ప్రపంచ రేంజర్ దినోత్సవం అంటే కేవలం స్మరణ మాత్రమే కాదు... అది ఒక బాధ్యత. మనకు ఊపిరినిచ్చే అడవులను కాపాడే వారి పోరాటాన్ని గౌరవించాల్సిన బాధ్యత. వారు మాట్లాడే వారు కాదు, ప్రకృతికి స్వరమిచ్చే వారు. అటువంటి వనరక్షకులకు మన హృదయ పూర్వక వందనం.

# భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు

తెలుగు సాహిత్య, పత్రికా రంగంలో నిండుగా రసదాయకంగా దశాబ్దాల పాటు విస్తరించిన పేరు నండూరి పార్థసారథి. వ్యంగ్యం, హాస్యం, విమర్శ, సంగీతం, చలనచిత్రం వంటి అనేక కళా విభాగాలపై లోతైన చింతనతో రచన చేసి పాఠకులకు కొత్త పోకడలను చూపించిన అరుదైన రచయిత. 1939, జూలై 31న కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామంలో జన్మించిన ఆయన, 2024 జూన్ 14న హైదరాబాదులో పరమపదించగా, తన రచనల ద్వారా చిరంజీవిగా నిలిచిపోయారు. విజయవాడలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన, హైదరాబాద్‌లో బి.ఏ. పూర్తిచేసి, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. పూర్తి చేశారు. విద్యార్హత మాత్రమే కాదు, అభిరుచి, పాండిత్యం కలగలిసిన భావదృష్టితో 1959లో "ఆంధ్రప్రభ" పత్రికలో పాత్రికేయుడిగా ప్రస్థానం మొదలుపెట్టారు. తరువాత ఏకకాలంలో శార్వరి, విద్వాన్ విశ్వం, గోల్లపూడి మారుతీరావుల వంటి సాహిత్య వేత్తలతో కలిసి పనిచేశారు. ఆయన రచనా నైపుణ్యం, సామాజిక పరిపక్వత, వ్యవస్థలపై వాడిగా బాణాలు ఎక్కు పెట్ట గలిగిన ధైర్యం ఆయనను పత్రికా రంగంలో విశిష్టంగా నిలబెట్టాయి. పార్థసారథి రచనలు మొదటిగా 1957లో ప్రచురితమవ్వగా, తరువాత 'రాంబాబు డైరీ' (మూడు భాగాలు), 'పిబరే హ్యూమరసం', 'అయోమయ రాజ్యం', 'సాహిత్య హింసావలోకనం', 'ఖారా?నాఖ్యానము', 'జేజీ మావయ్య పాటలు' వంటి హాస్య రచనలతో తెలుగు పాఠకులను నవ్విస్తూ ఆలోచింపజేసే శైలిని ఏర్పరచుకున్నారు. ఆయన రచనలు కేవలం వినోదం కోసం గాక, సంఘాన్ని ప్రశ్నించే, అలసిన మానవ సమాజాన్ని చైతన్యపరచే రీతిలో సాగతీత చేశాయి. ఆయన వ్యాసాలు, సమీక్షలు, సంగీతంపై రచనలు హిందుస్తానీ సంగీతం పై నిశిత అవగాహనను చాటాయి. "స్వరార్ణవం", "సంగీత కళా చరిత్ర", "శ్రీకృష్ణ కథామృతం" వంటి రచనలు సంగీతారాధకులను ఆకట్టుకున్నాయి. నాటక, శిల్ప, చిత్రకళలపై కూడా వ్యాసాలు రాశారు. 2000 అక్టోబరులో దీపావళి సందర్భంగా ఆయన ప్రారంభించిన 'రసమయి' మాసపత్రిక (95 సంచికలు) ఒక సాంస్కృతిక వేదికగా నిలిచి, నాటకీయ సమీక్షలు, కళా విశ్లేషణలు, సంప్రదాయ-నవీన విలయ రూపంగా పాఠకులకు వినూత్న అనుభవాన్ని అందించింది. సంపూర్ణంగా స్వంత ఖర్చుతో, సాహిత్యాన్ని సేవా ధర్మంగా భావించిన తపస్విగా ఆయన దీనిని నిర్వహించారు.తెలుగు విశ్వవిద్యాలయం 1992లో హాస్య రచనకు, 2002లో పాత్రికేయ సేవలకు ఆయనకు పురస్కారాలు అందించింది. 1993లో "హాస్య రచయిత"గా విశ్వవిద్యాలయ ప్రత్యేక గుర్తింపు పొందారు. అతని రచనా వైవిధ్యం, భాషలో సరళత, లోతైన విశ్లేషణ సామర్థ్యం, మరియు నిర్భయంగా భావాలు చెప్పగల ధైర్యం ఆయనను అసామాన్య రచయితగా నిలిపాయి. వ్యక్తిగతంగా ఆయన అతి సామాన్యుడిగా, మితభాషిగా, పరిపక్వ విశ్లేషణతో కూడిన అరుదైన వ్యక్తిగా పేరుగాంచారు. ఆయనతో పనిచేసిన యువ రచయితలు, పాత్రికేయులు ఆయన దగ్గర నుండి స్పష్టత, నిబద్ధత, శాస్త్రీయతను నేర్చుకున్నారు. ఆయన సోదరుడు నండూరి రామ్మోహనరావు కూడా ప్రముఖ పాత్రికేయుడు. ఆయన భార్య సువర్చలాదేవి, కుమారుడు మధుసారథి కూడా ఆయన వారసత్వాన్ని గౌరవించేవారే.నండూరి పార్థసారథి పేరు, రచనలు, విమర్శా దృక్కోణం తెలుగుకు ఒక ఆత్మీయమైన ఖ్యాతిని తెచ్చాయి. ఆయన జీవితం ు రచనకు అంకితమైన జీవితం. ఆయన పదాలు ు నవ్విస్తూ, తోచిస్తూ, చదివించిన తర్వాత ఆలోచింపజేసే పదాలు. అలాంటి రచయితలను ఒక్కసారి చనిపోయారని చెప్పినా, నిజంగా వాళ్లు చదివే ప్రతి పాఠకుడి హృదయంలో నవ్వంగా పునర్జన్మిస్తుంటారు. తెలుగు పత్రికా, సాహిత్య రంగాలకు చేసిన ఆయన సేవలు ఎనలేనివి. నండూరి పార్థసారథి సాహిత్యమూ, దృక్కోణమూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. ఆయన జ్ఞాపకాలను, రచనలను మనం గౌరవంగా, స్ఫూర్తిగా భావించాలి.

# అలనాటి మేటి గాయకుడు రఫీ

హిందీ సినిమా రంగం 1950 నుండి 1970 కాలం మహమ్మద్ రఫీ యుగం అంటే అతిశయోక్తి గాదు. ఆయన  ఉత్తర భారత ప్రముఖ నేపథ్య గాయకుడు. హిందీ సినీ చిత్ర సీమలో ఒకనాడు మకుటం లేని మహారాజుగా వెలిగాడు.  కేవలం రఫీ పాటలతో వందల కొద్దీ చిత్రాలు విజయం పొందాయనేది నూటికి నూరుపాళ్లు నిజం. తన గాన మాధుర్యంతో ప్రేక్షకులను అలరించిన మహ్మద్ రఫీ 24 డిసెంబర్ 1924 పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించాడు. బాల్యంలో తమ గ్రామానికి వచ్చే ఫకీర్ల గానాన్ని రఫీ అనుకరించే వాడు. అలా చిన్నప్పుడే సంగీతంతో మక్కువ ఏర్పడింది. ఆ క్రమంలోనే ఉస్తాద్ బడే గులామ్ అలీ ఖాన్ వద్ద రఫీ సంగీత శిక్షణలో రాటు దేలాడు. అలా సినిమాల్లో పాటలు పాడడానికి 1944లో బొంబాయి వెళ్లాడు. 'గావ్ కీ గోరీ' అనే హిందీ చిత్రంలో జి.ఎం.దురానీ తో కలిసి రఫీకి మొదటిసారి పాడే అవకాశం వచ్చింది. రఫీ పాడిన తొలి హిందీ గీతమిది. ఆ తర్వాత 1948లో గాంధీజీ హత్య జరిగినపుడు రఫీ 'సునో సునో ఏ దునియావాలో బాపూజీకి అమర్ కహానీ' పాటతో పాపులర్ అయ్యాడు. ఈ పాటకు భారత ప్రధాని నెహ్రూ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నాడు. హిందీ సినిమా గాన జగత్తులో 1950 నుండి 1970 కాలం నిజంగా మహమ్మద్ రఫీ యుగం. రఫీ హిందీ, ఉర్దూ, మరాఠీ, తెలుగు భాషలలో పాటలు పాడాడు. 17 భాషలలో తన గానంతో అందరినీ అబ్బుర పరచాడు. రఫీ, లతా మంగేష్కర్ ల గాయక జోడీ, హిందీ నేపథ్య గాన చరిత్రలో కొత్త ఒరవడిని, రికార్డును సృష్టించింది. మహ్మద్ రఫీని వరించిన అవార్డులకు లెక్కేలేదు. కేంద్ర ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం,  జాతీయ స్థాయిలో ఉత్తమ గాయకుడిగా అవార్డుతో పాటు పలు ఫిల్మ్ ఫేర్ అవార్డులు ఆయన్ని వరించాయి. హిందీతో పాటు 17 భారతీయ భాషల్లో 20వేలకు పైగా పాటలు పాడాడు. తొలితరం భారతీయ సినీ సంగీత సాగర ప్రయాణానికి దిక్సూచి లాంటి వాడు రఫీ. పృథ్వీరాజ్ కపూర్, రాజ్ కపూర్, రిషీ కపూర్ వంటి మూడు తరాల బాలీవుడ్ నటులకు స్వరాలు అందించిన ఘనత రఫీ సొంతం. తెలుగు విషయానికొస్తే...తండ్రి ఎన్టీఆర్, కొడుకు బాలకృష్ణకు ప్లేబ్యాక్ అందించారు రఫీ. నౌషాద్ కోసం రఫీ మొత్తం 149 పాటలు, బర్మన్‌తో కలిసి 37 చిత్రాలలో పని చేశాడు, శంకర్ – జైకిషన్ కోసం రఫీ మొత్తం 341 సంఖ్యలను (216 సోలో) పాడారు. కల్యాంజీ ఆనంద్జీ రఫీ స్వరంలో సుమారు 170 పాటలు కంపోజ్ చేశారు. రవితో , మదన్ మోహన్‌తో , ఓ.పీ.నయ్యర్‌తో, లక్ష్మీకాంత్ – ప్యారేలాల్‌తో, రోషన్, జైదేవ్, ఖయ్యామ్, రాజేష్ రోషన్, రవీంద్ర జైన్, బాపి లాహిరి, సపన్ జగ్మోహన్ వంటి సంగీత దర్శకులందరికీ తరచూ పాడారు. ఉషా ఖన్నా , సోనిక్ ఓమి , చిత్రగుప్తా , ఎస్ఎన్ త్రిపాఠి , ఎన్. దత్తా మరియు ఆర్.డి బర్మన్ లాంటి సంగీత దర్శకులతో పని చేశాడు. అనేక ప్రైవేట్ ఆల్బమ్‌లను వివిధ శైలులు మరియు భాషలలో రికార్డ్ చేశాడు. గిన్నీస్ రికార్డు ప్రకారం భారతీయ భాషలలో 28,000 పాటలను రికార్డ్ చేసినట్లు పేర్కొన్నారు. రఫీ రెండు సినిమాల్లో నటించాడు.  లైలా మజ్నూ (1945) చిత్రంలో "తేరా జల్వా జిస్ నే దేఖా" మరియు జుగ్ను (1947) చిత్రంలో "వో అప్నీ యాద్ దిలానే కో" పాటల కోసం తెరపై కనిపించాడు.1948 – స్వతంత్ర భారత మొదటి సాంవత్సరిక ఉత్సవాలలో రజత పతాకాన్ని జవహర్ లాల్ నెహ్రూ చేతుల ద్వారా ప్రదానం చేయ బడింది. 1967 – భారత ప్రభుత్వంచే పద్మశ్రీ బిరుదు ప్రదానం చేయ బడింది. 2001 – హీరో హోండా, స్టార్ డస్ట్ మేగజైన్ లద్వారా "బెస్ట్ సింగర్ ఆఫ్ ద మిలీనియం గౌరవ ప్రదానం. 2013 – సి ఎన్ ఎన్.. ఐ బి ఎన్  పోల్ లో గ్రేటెస్ట్ వాయిస్ ఇన్ హిందీ సినిమాగా ఎన్నికయ్యాడు. "చౌధవీఁ కా చాంద్ హెూ" , "తేరీ ప్యారీ ప్యారీ సూరత్ కో", "చాహూంగా మై తుఝే సాంఝ్ సవేరే",     "బహారో ఫూల్ బర్సావో", "మై గావూ తుమ్ సోజావో", "ఖిలోనా జాన్ కర్", "క్యా హువా తేరా వాదా", ఇలా ఒక్కటేమిటి, రఫీ పాడిన ఎన్నో పాటలు చిరస్థాయిగా నిలిచిపోయే జ్ఞాపకాలుగా మిగిలి పోయాయి. తెలుగులో ఆయన పాడిన ప్రతి పాట ఆణిముత్యమే. 'భలే తమ్ముడు' చిత్రంలోని "ఎంతవారు కానీ వేదాంతులైనా కానీ", ఎన్టీఆర్ 'ఆరాధన'లో "నా మది నిన్ను పిలిచింది గానమై".. 'అక్బర్ సలీం అనార్కలి'లో ఆయన పాడిన "సిపాయి" పాట నేటికీ తెలుగు ప్రేక్షకుల్లో మనసుల్లో అలాగే  నిలిచి వుంది. 1980 జూలై 31న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్లి దాదాపు 40 ఏళ్లు దాటినా  ఆయన స్వరం ప్రతిగుండెలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. అందుకే భారతీయ సినీ సంగీత ప్రపంచంలో రఫీ అమర గాయకుడిగా నిలిచి పోయాడు.

# లక్ష్యాన్ని ముద్దాడిన ఉద్ధం సింగ్

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో... అయితే అమర వీరుడు ఉద్దం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయటపడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చుకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నర రూప రాక్షసుడైన డయ్యర్ ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపధ్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే వంద ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే. పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలని కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగు బాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్త మయ్యాయి.  ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసిఉన్నాయి. కాల్పుల కారణంగా వందల మంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ  ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలా బాగ్ లో శాంతియుతంగా వేల మంది సామాన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టు ముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్ లో సంగ్ర జిల్లా సునం అనే గ్రామంలో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించాడు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్ లో జమ్ము రైల్వే క్రాసి కాపలా దారుగా జీవనం సాగించేవారు. ఉదం సింగ్ తల్లి 1901 తండ్రి 1లో చనిపోయారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రు చనిపోయాక అన్న ముక్తా సింగ్ తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరారు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్ష చేసి అక్కడ వారి చేత ఉదం సింగ్ అనే పేరుని స్వీకరించాడు. మెట్రిక్యు లేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియన్ వాలా బాగ్ సంఘటనలో యువకుడు సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడం హత్యాకాండకు సూత్రధారి అయిన డైయర్ను జెనరల్ మైకెల్ ఓడ్ వాయర్ ను హతమార్చడానికి ప్రతీకారాన్ని తీర్చు కోవటానికి ప్రతిన బూనాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927 న భగత్ సింగ్ ఆదేశాల మేరకు విదేశాల నుండి తుపాకులు తెస్తు పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని పోలీసుల నిఘా నుండి తప్పించు కుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు. డైయ్యర్ ని హత్య చేయడానికి పగబట్టి 9 సంవత్సరాలు ఎదురు చూసి 21 సంవత్సరాల తరువాత 1940 మార్చి 13న లండన్ కాక్స్ టన్ హాల్ లో డయర్ ని అందరు చూస్తుండ గానే తుపాకీతో కాల్చి హత్య చేసి ప్రతీకారం తీర్చుకుని పోలీసులకి స్వచ్ఛందంగా పట్టుబడి,  తను చంపిన కారణాన్ని నిర్భయంగా చెప్పాడు. దీంతో జూన్ 4, 1940 ఓల్డ్ బెయిలీలోని సెంట్రల్ క్రిమినల్ కోర్టులో, జస్టిస్ అట్కిన్సన్ మరణ శిక్ష విధించాడు. జూలై 31, 1940 న, ఉధమ్ సింగ్ ను లండన్ పెంటన్ విల్లే జైలులో ఉరి తీసారు.

# సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఉద్యోగులను, అధికారులను జిల్లా కలెక్టర్ వేధించలేదు

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన జేఏసీ నాయకులు

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, అధికారుల పై అసత్య ప్రచారాలను ఖండించిన సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జేఏసీ, టీ.ఎన్.జి.ఓ, టి.జి.ఓ , రెవెన్యూ సంఘాల నాయకులు



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 30: (ప్రజాబలం ప్రతినిధి)సామాజిక మాధ్యమాలలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులపై జరుగుతున్న అసత్య ప్రచారాల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యోగుల జేఏసి , వివిధ సంఘాల ప్రతినిధులు కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై సామాజిక మాధ్యమంలో జరుగుతున్న అసత్య ప్రచారాల పై సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జేఏసీ, టీ.ఎన్.జీ.ఓ, టీ.జీ.ఓ , రెవెన్యూ సంఘాల నాయకులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించి ఖండించారు. కలెక్టర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సిరిసిల్ల ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై ఫేస్ బుక్, యూ ట్యూబ్ చానెల్స్ లో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. 13 నెలలుగా జిల్లా కలెక్టర్ సిరిసిల్లలో పని చేస్తున్నారని, ఇప్పటి వరకు ఏ ఉద్యోగులను కలెక్టర్ ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు.

సామాజిక మాధ్యమాల్లో కలెక్టర్ అనే గౌరవం లేకుండా కలెక్టర్ ఇష్టారాజ్యం, ఉపాధ్యాయుల వేధింపులు పేరిట ఇష్టం వచ్చినట్లు తప్పుడు కథనాలు ప్రచారం చేయడం దారుణమని అన్నారు. అధికారులను, ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎక్కడా, ఎప్పుడు వేధించ లేదని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఉద్యోగులకు చిన్న చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉద్యోగులకు సంబంధం లేదని, అనవసరంగా కలెక్టర్, జిల్లా యంత్రాంగంపై దురుద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేయవద్దని అన్నారు.

సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నియమ నిబంధనల ప్రకారం న్యాయంగా కలెక్టర్ విధులు నిర్వహిస్తున్నారని, రాజ్యాంగ బద్ధ విలువలను తూచా తప్పకుండా పాటిస్తున్నారని అన్నారు. ఆధారాలు లేకుండా తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం క్షమించ రాని నేరమని అన్నారు.

వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాధా బాయి మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు పోవడంలో కలెక్టర్ నాయకత్వంలో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి ఎంతో ఉందని అన్నారు. ఉద్యోగులతో సత్సంబంధాలు నిర్వహిస్తూ మధ్య ఫలితాలు సాధిస్తున్న కలెక్టర్ పట్ల ప్రచారాలు చేయడం దారుణమని అన్నారు.

జిల్లా పరిపాలనలో అధికారులకు కలెక్టర్ స్వేచ్ఛను ఇస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారని, కలెక్టర్ పట్ల అసత్య ప్రచారాలు చేయడం దారుణమని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన జిల్లా అధికారులు సిరిసిల్లలో 6 మంది ఉన్నారని, కలెక్టర్ ఎక్కడ కూడా ఎవరి పట్ల వివక్ష చూపించ లేదని అన్నారు.

జిల్లా అధికారుల అసోసియేషన్ (డోర్స్) సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ముక్కు సూటిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు నియమ నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయడంలో సిరిసిల్ల జిల్లా ముందు ఉందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ , నూతన రేషన్ కార్డుల పంపిణీ, సమగ్ర సర్వే వంటి అన్ని అంశాలలో సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు.ఉపాధ్యాయుల అడ్జెస్ట్ మెంట్ అంశంలో కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టర్ గౌరవాన్ని కించపరిచేలా అసత్య వార్తలు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానల్ పట్ల అత్యంత కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పుడే బదిలీలు సహజమని, ఇక్కడ ఎటువంటి విభేదాలు లేకుండా మనం పని చేస్తున్నామని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలో ఉద్యోగులను బదిలీ చేసే అవకాశం కలెక్టర్ కు ఉందని, ఏ ఉద్యోగి కూడా వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేయనప్పటికీ యూట్యూబ్ ఛానల్స్ లో అసత్య ప్రచారాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలపై నిఘా

విజయవాడ, జూలై 30, తెలుగు రాష్ట్రాల్లో బయటపడిన నకిలీ సంతానోత్పత్తి కేంద్రం స్కామ్ తీవ్ర సంచలనంగా మారింది. దానితో రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాల(ఫెర్టిలిటీ సెంటర్స్ ) పని తీరును క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న ఒక ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆంధ్రప్రదేశ్ లో కూడా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డిఎమ్ హెచ్ఓ లు ( డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్) అనుమతులు మంజూరు చేస్తారుతదనంతరం నిర్వహణ నియమాల మేరకు పని చేసే విషయాన్ని కూడా డిఎమ్ హెచ్ఓలు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారుఅధికారిక సమాచారం మేరకు రాష్ట్రంలో పని చేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య , గూగుల్ ద్వారా వెతికినపుడు వచ్చిన ఫెర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు ప్రభుత్వానికి తెలిసింది. రాష్ట్రంలో డిఎమ్ హెచ్ఓ లు మొత్తం ఎన్ని కేంద్రాలకు అనుమతులిచ్చారు, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి, 2024-25 లో ఆయా జిల్లాల్లో ఎన్ని కేంద్రాలను పరిశీలించారు, లైసెన్స్ లేకుండా పనిచేస్తున్న కేంద్రాలు ఎన్ని తేలాయి, ఆయా ఫెర్టిలిటీ సెంటర్ల పనితీరుపై ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు , ఎన్ని కేంద్రాలకు అనుమతులు నిరాకరించారు, నియమాలమేరకు ఈ ఫెర్టిలిటీ సెంటర్లు పనిచేసేలా చూడటానికి ఏమి చేస్తున్నారు అనే అంశంపై సమగ్ర నివేదికను అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఎన్ టీ ఆర్ జిల్లా డి ఎమ్ హెచ్ ఓ విజయవాడలో పనిచేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ సెంటర్ పై తమ బృందంతో కలిసి తనిఖీకి వెళ్లగా ఆ కేంద్రం మూసి ఉన్నట్లు డి ఎమ్ హెచ్ ఓ డా. సుహాసిని మంత్రి కార్యాలయానికి తెలిపారు. అక్రమాల ఆరోపణలతో అరెస్ట్ అయిన డా. నమ్రత పేరిటనే యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ మంజూరు అయిందని, తనిఖీ సమయానికి ఈ సెంటర్ సిబ్బంది ఎవరు లేకుండా మూసి ఉండటం అనుమానాలకు దారి తీస్తోందని, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపడతారని డిఎమ్ హెచ్ ఓ తెలిపారు. జరుగుతున్న పరిణామాలతో రాష్ట్రంలో ఎన్ని నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలు ఉన్నాయో అన్న అనుమానం ప్రజల్లో కలుగుతోంది. అయితే పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి నకిలీ ఫెర్టిలిటీ సెంటర్లపై రైలు తీసుకుంటామని వైద్యశాఖ హామీ ఇస్తోంది.

## రాజమండ్రిలో ఫ్యామిలీ మల్టీప్లెక్స్

రాజమండ్రి, జూలై 30,ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో సినిమా చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ప్రకృతి వేదిక అనే సంస్థ దేశంలోనే మొదటిసారిగా, కొత్తగా విడుదలయ్యే సినిమాలను కూడా చూపించే ప్రైవేట్ సినిమా థియేటర్లను ప్రారంభించింది. ఇవి కేవలం ఫ్యామిలీలు, ఫ్రెండ్స్ గ్యాంగ్స్ కోసం ప్రత్యేకంగా బుక్ చేసుకోవచ్చు. ఇది సినిమా చూసే అనుభూతిని పూర్తిగా మార్చబోతోంది. క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి, ప్రకృతి వేదిక తమ కాంప్లెక్స్‌లోనే రెండు ప్రత్యేకమైన 20 సీట్ల లగ్జరీ థియేటర్లను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో ఒక వైపు సొంతంగా సినిమా చూస్తున్నామనే ఫీలింగ్, మరోవైపు కొత్త సినిమా మొదటి రోజు చూసే థ్రిల్ రెండూ ఉంటాయి. ఈ కొత్త కాన్సెప్ట్‌ను మినీ మల్టీప్లెక్స్ అని పిలుస్తున్నారు. ఇందులో రెండు వేర్వేరు స్క్రీన్లు ఉంటాయి. ఒక్కో స్క్రీన్‌ను ఒకే కుటుంబం లేదా ఒకే గ్రూప్ బుక్ చేసుకోవచ్చు. దీనివల్ల ప్రేక్షకులు కొత్త సినిమాలను జనాల రద్దీ లేకుండా, చాలా సౌకర్యంగా చూడొచ్చు. డిజిటల్ సినిమా సొల్యూషన్స్‌లో ముందున్న క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి పని చేయడం వల్ల, ఇక్కడ సినిమా హాల్‌లో ఉండే అద్భుతమైన సౌండ్, పిక్చర్ క్వాలిటీతో పాటు, సినిమా డిస్ట్రిబ్యూటర్ల నెట్‌వర్క్‌తో నేరుగా అనుసంధానమై ఉంటుంది. భారతదేశ వినోద మార్కెట్‌లో ఇది ఒక పెద్ద మార్పు. చాలా చోట్ల ప్రైవేట్ స్క్రీనింగ్ రూమ్‌లు ఉన్నా, వాటిలో సొంతంగా ఓటీటీ నుంచి తెచ్చుకున్న సినిమాలు మాత్రమే చూడగలం. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సినిమాలను వాణిజ్యపరంగా ప్రదర్శించడానికి లైసెన్స్ పొందిన మొదటి సంస్థ ప్రకృతి వేదిక. అంటే, డిస్ట్రిబ్యూటర్లు విడుదల చేసే కొత్త సినిమాలను చట్టబద్ధంగా ఇక్కడ చూపించవచ్చు. ప్రకృతి వేదిక వ్యవస్థాపకుడు జి.వి. శ్రీరాజ్ మాట్లాడుతూ.. "ఈ కమర్షియల్ లైసెన్స్ పొందడం, క్యూబ్ సినిమా లాంటి పెద్ద సంస్థతో కలిసి పని చేయడం చాలా ముఖ్యం. దీనివల్ల మేము అధికారికంగా సినిమా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లో భాగమయ్యాం. దేశంలోనే ఈ లెవల్లో మొదటిసారిగా, చట్టబద్ధమైన, మంచి క్వాలిటీ ఉన్న సినిమా చూసే అనుభవాన్ని అందిస్తున్నాం" అని చెప్పారు కుటుంబాలు, స్నేహితుల బృందాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారతదేశంలో ఇది మొట్టమొదటి కమర్షియల్ థియేటర్. అంతేకాదు, థియేటర్ లోపల ఆహారంతో పాటు ఆల్కహాల్ అందించడానికి కూడా ఏపీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నుంచి లైసెన్స్ పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ప్రస్తుతం పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను నడిపించే వ్యక్తి జి.వి. శ్రీరాజ్. క్యూబ్ సినిమాతో కలిసి కొత్త సినిమాలను ప్రదర్శించే ఈ ప్రాజెక్ట్‌ను ఆయనే ప్రారంభించారు. ఆయనకు బిజినెస్, టెక్నాలజీ, ప్రజా సంబంధాలపై మంచి అవగాహన ఉంది. మాజీ ఎంపీ జి.వి. హర్ష కుమార్ కుమారుడు కావడంతో, ఆయనకు ప్రాంతీయ పరిపాలన, రాజకీయాలపై మంచి పట్టు ఉంది. శ్రీరాజ్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కూడా పాల్గొన్నారు.శ్రీరాజ్ కంప్యూటర్ సైన్స్‌లో బీ.టెక్, ఇంగ్లాండ్‌లోని లీడ్స్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీ నుండి ఎంబీఏ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఒ పొలిటికల్ సైన్స్ నుండి ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో డిగ్రీ చేశారు. ఈ ప్రాజెక్ట్ సోషల్ మీడియాలో యూట్యూబర్ అన్విత వ్లాగ్స్ ద్వారా చాలా పాపులర్ అయింది. అన్విత జి.వి. శ్రీరాజ్ భార్య. ఈ థియేటర్లు ప్రకృతి వేదిక కాంప్లెక్స్‌లో భాగంగా ఉన్నాయి. ఇక్కడ ఎ3 ఫుడ్ కోర్ట్, ఒక మంచి స్విమ్మింగ్ పూల్, పెళ్లిళ్లు, పార్టీలు, కార్పొరేట్ ఈవెంట్‌ల కోసం పెద్ద ఇండోర్, అవుట్‌డోర్ హాళ్లు కూడా ఉన్నాయి. ఇప్పుడు మొత్తం 20 సీట్ల థియేటర్‌ను బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది.

## 13.5 లక్షల వజ్రం

కర్నూలు జూలై 30, కర్నూలు జిల్లాలోని తుగ్గలి మండలం మరోసారి వజ్రాల వార్తలతో హైలైట్ అయింది. దిగువ చింతలకొండ గ్రామానికి చెందిన ఓ రైతు రెండు రోజుల క్రితం పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా విలువైన వజ్రాన్ని కనుగొన్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆ వజ్రాన్ని సోమవారం విక్రయించగా అదే మండలం చెన్నంపల్లికి చెందిన కొత్త వ్యాపారి రూ. 13.5 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ప్రాంతంలో వజ్రాల లభ్యత కొత్తది కాదు. జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, ఉప్పర్లపల్లి వంటి గ్రామాల రెవెన్యూ పొలాల్లో ఇటీవలి కాలంలో వజ్రాలు కనిపిస్తూ ఉన్నాయి. అయితే, ఈ ఏడాది కొత్తగా పెండేకల్లు, డీసీకొండ ప్రాంతాల్లో కూడా వజ్రాల కలిక తెలియడం విశేషం.గతంలో కూడా రాంపల్లి గ్రామంలో ఇద్దరు రైతులు వజ్రం కనుగొనగా, దానిని విక్రయించిన తర్వాత లాభం పంచుకునే విషయంలో తలెత్తిన విభేదాల నేపథ్యంలో పోలీసులు ఆ వజ్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అధికారులు దానిని కూడా తమ అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వజ్రాలు ఎంత విలువైనవైనా సరే, వాటిని స్థానిక వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జొన్నగిరి, పెరవలి, గుత్తి, అనంతపురం ప్రాంతాల నుంచి వ్యాపారులు కలిసి వచ్చి రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు వజ్రాలు తీసుకుపోతున్నట్లు చర్చ నడుస్తోంది.

# మాజీ ఎంపీ నామ చేతుల మీదుగా నూతన ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ ప్రారంభం

### ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించాలి - మాజీ ఎంపీ నామ



ఖమ్మం (ప్రతినిధి జూలై 30 (ప్రజాబలం) ఖమ్మం నగరం మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హోల్‌సేల్-రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఈ ఫార్మా ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎలైట్ ఎస్2 ఫార్మా డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ (కెపి) మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఈ ఔషధ షాప్ ద్వారా మూడు రాష్ట్రాల్లో నాణ్యమైన మందులను అందించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నామ, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య లు షాపులో ఏర్పాటు చేసిన మందుల విభాగాలను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బందితో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ లతో ఇతర ప్రముఖులు పాల్గొన్నారు



# కాషాయ గూటికి వెల్లంపల్లి

విజయవాడ, జూలై 30, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుస ఎదురు దెబ్బలు తప్పడం లేదు. ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీల్లో చేరారు. మరోవైపు కూటమి ప్రభుత్వం కేసులతో వెంటాడుతోంది. దీంతో కొంతమంది నేతలు సైలెంట్ అయ్యారు. మరికొందరు సొంత వ్యాపారాల్లో నిమగ్నమయ్యారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే 12 మంది అరెస్టు అయ్యారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు జరిగింది. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనిని ప్రచారం నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా ఆందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో కొంతమంది పక్క చూపులు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. విజయవాడకు చెందిన ఓ మాజీ మంత్రి ఏకంగా బిజెపిలోకి వెళ్లేందుకు చర్యలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పూర్వాశ్రమంలో స్నేహితులైన నేతల ద్వారా బిజెపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. అదే కానీ జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ దెబ్బ పడటం ఖాయం.మొన్నటి ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు వెల్లంపల్లి శ్రీనివాస్. కానీ ఆయన బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి చేతిలో ఓడిపోయారు. అయితే ఓటమి నాటి నుంచి ఆయనలో ఒక రకమైన మార్పు కనిపిస్తోంది. వైసిపి హయాంలో దూకుడుగా వ్యవహరించినందున కూటమికి తప్పకుండా టార్గెట్ అవుతానని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే బిజెపిలో చేరేందుకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు విజయవాడ పొలిటికల్ సర్కిల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో బిజెపిలో పని చేసిన సమయంలో పివిఎన్ మాధవ్ మంచి స్నేహితుడు. ప్రస్తుతం ఏపీ బీజేపీ అధ్యక్షుడు కావడంతో.. వెల్లంపల్లి ఆయన ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాదులో ఇద్దరి చర్చలు పూర్తయ్యాయని.. వెల్లంపల్లి బిజెపిలోకి వెళ్లడం ఖాయమని పొలిటికల్ సర్కిల్లో ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది.ప్రజారాజ్యం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వెల్లంపల్లి శ్రీనివాస్. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బిజెపిలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా మరోసారి పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. 2016లో వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. జగన్ క్యాబినెట్లో మంత్రి అయ్యారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటమితో ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు. మునుపటి మాదిరిగా వైసిపి లో యాక్టివ్ గా లేరు. అందుకే బిజెపిలో చేరతారని ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## పెరుగుతున్న మున్సిపాలిటీలు ,తగ్గనున్న ఎంపీటీసీలు

మెదక్ జూలై 30, రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాలో పటాన్ చెరువు నియోజకవర్గంలోని పటాన్ చెరువు, జిన్నారం మండలాల్లోని 18 గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌విడుదల చేసింది. 2018 పంచాయతీ రాజ్‌చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌కు గవర్నర్‌జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో ఆ పంచాయతీలు ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు ఆ గ్రామాలు దూరం అయ్యాయి. పటాన్‌చెరువులో 8 గ్రామాలు, జిన్నారంలో 10 గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం చేశారు. దీంతో ఎంపీటీసీ (మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు) స్థానాలు, ఒక ఎంపీపీ( స్థానం తగ్గనుంది. తగ్గిన గ్రామ పంచాయతీల సంఖ్య రాష్ట్రంలో ప్రస్తుతం 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉండగా స్వల్పంగా తగ్గనున్నాయి. 566 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు ఉండగా జిన్నారం మండలం మున్సిపాలిటీలో కలవడంతో వీటి సంఖ్య 565కు చేరింది. ప్రస్తుతం పంచాయతీల సంఖ్య 12,778 ఉండగా 12,760కి తగ్గింది. గతంలో 32 జడ్పీలుండగా మేడ్చల్‌మల్కాజిగిరి( జిల్లా వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో స్థానిక ఎన్నికల ప్రక్రియ నుంచి ఈ జిల్లాను తొలగించారు. దీంతో జడ్పీల సంఖ్య 31కి చేరినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే పంచాయతీరాజ్‌శాఖ ఎంపీటీసీల డీలిమిటేషన్ షెడ్యూల్( కు ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది. అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం అనంతరం తుది జాబితాను ప్రకటించనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే రాష్ట్రంలో ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీస్థానాల లెక్క తేలనున్నది.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది.

## రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత లేదు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదామును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా విఘ్నేశ్వర గ్రామైక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదామును, ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రభుత్వ విప్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన ఎరువులు, విత్తనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

గతంలో రైతులు పడుతున్న సహకార సంఘాలు రైతుల పక్షాన పనిచేస్తాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకార సంఘాల ద్వారా ప్రత్యేక చొరవ తీసుకుందని, వాటి ద్వారానే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గతంలో సహకార సంఘాల పాత బకాయిలను రద్దు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేడు వానికి అంకులతో పాటు సహకార సంఘాలు పోటీ పడుతున్నాయి అంటే అది ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి కల్పించిన వెసులుబాటు అన్నారు. గతంలో మొక్కలకు కూడా మద్దతు ధర కల్పించడం జరిగిందని రైతులకు ఉచిత విద్యుత్ అందజేయడం జరిగిందన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సుమారు ఒక లక్ష పై చిలుకు నిధులు రైతులకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఏకకాలంలో రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, ఒకే టోకన్లో రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలను అందజేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదన్నారు.

మూడు రోజుల క్రితం మహిళా తల్లులకు చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో, కోనాయిపల్లి గ్రామంలో ఎరువుల దుకాణాలు ప్రారంభం చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలను కోటీశ్వరులు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది అని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామంలో మహిళా సంఘం భవనం నిర్మాణం చేస్తానని తెలిపారు. నూకలమర్రి గ్రామంలో 1995 నుండి అనుబంధం ఉందని గుర్తు చేశారు. రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నూకలమర్రి గ్రామంలో నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన.

నూకలమర్రి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు రాలు దివ్య ఇల్లును ప్రభుత్వ విప్ సందర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ అభివృద్ధి కృషితో గత ఐదు సంవత్సరాలు సొంత ఇంటి కల నెరవేరిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, ప్యాక్స్ చైర్మన్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంజలి యాదవ్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన... సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (ప్రజాబలం) జులై 30:**కుత్బుల్లాపూర్ గాజులరామారం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర యాదవ కులం పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, వారి శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి కలెక్టర్ రాహుల్ రాజ్



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 30(ప్రజాబలం)మెదక్ జిల్లా:మెదక్/ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, పోలీస్, వైద్య, అగ్రికల్చర్, విద్య, సంక్షేమ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అధికారులతో సమీక్షించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాను మాదకద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని చెప్పారు.జిల్లాలో గంజాయి సాగు చేస్తున్నట్లు పట్టుబడి కేసులు నమోదు అయితే అటువంటి వారిపై ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా రద్దు అవుతాయన్నారు.. మనోరాబాద్ తూప్రాన్ ఏరియాలో పరిశ్రమల ఉంటాయని వలసవాదులు , యువతకంపెనీలలో పనిచేస్తూ డ్రగ్స్ సేవించడం కలిగి ఉండడం ఉంటాయన్నారు చెక్ పోస్టు ఏర్పాటు చేసి రవాణాను అడ్డుకొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు.ఖరీఫ్ పంట సాగు చేయలేని సాగుకు యోగ్యంలేని ప్రదేశాల్లో ఎక్కువగా గంజాయి పండించే అవకాశం ఉందని అటువంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ నిర్వహించి నివేదికల సమర్పించాలన్నారు మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలన్నారు. వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు.పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో గతంలో గంజాయి పండించే సరఫరా చేసిన వాటిపై నిగా పెంచాలన్నారు సీజ్ చేసిన డ్రగ్స్ ప్రాధాన్యత క్రమంలో డిస్పోస్ చేయాలన్నారు చికెన్ సెంటర్స్, పాఠశాలలు, హాస్టల్ బిల్డింగ్స్ లలో సెలవు దినాల్లో యువత డ్రగ్స్ వాడే అవకాశం ఉన్నందున వాటిపై

నిఘా పెంచాలన్నారు. తండాలు రిమోట్ ఏరియాలలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలన్నారు జిల్లాలో అన్ని మద్యం షాపులలో 18 సంవత్సరాలు నిండని వారికి మద్యం అమ్మ రాదని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు

గ్రామస్థాయి అభివృద్ధి కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు సహాయ సహకారాలు తీసుకోవాలన్నారుడ్రగ్ ఇన్స్పెక్టర్ నిషేధిత డ్రగ్స్ ను అమ్మకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో ఉన్న వైన్ షాపులు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని ప్లాస్టిక్ వాడినా కలిగి ఉన్న కేసులు నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారుజిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పోలీస్ యంత్రాంగం నిరంతర తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నూతన రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంఅందించడంలో రాజీ పడొద్దు

## హవేలీ ఘన్పూర్ మండలంలో పర్యటించిన కలెక్టర్



**మెదక్ నియోజకవర్గ ప్రతినిధి జులై 30(ప్రజాబలం)మెదక్ జిల్లా:**హవేలీ ఘనపూర్ మండలం కుచన్ పల్లి గ్రామంలో బుధవారం హవేలీ ఘన్పూర్ మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ముందుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ సింధు రేణుక, ప్రజా ప్రతినిధులు తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు వారి ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించుకోవడం జరిగిందని అప్పటినుండి ప్రతి మండలంలో రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుంది అన్నారు.హవేలీఘన్పూర్ మండలంలో అర్హత కలిగిన వారికి 650 రేషన్ కార్డులు అందించడం జరిగిందని, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు 1917 మందికి చేయడం జరిగిందన్నారు.కుచాన్ పల్లి గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,33 మందికి ఇవ్వడం జరిగిందని, కొత్తగా కుటుంబ సభ్యుల పేరు నమోదు కొరకు 114 చేయడం జరిగిందన్నారు,ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులలో భాగంగా అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తదనుగుణంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు.రేషన్ కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు.రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని రేషన్ కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు.అనంతరం కలెక్టర్ కుచాన్పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు.

పాఠశాలలో వసతులు , పిల్లల సామర్థ్యాలు, నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పశు వైద్యశాలను ఆయన తనిఖీ చేశారు పశువైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని కాలానుగుణంగా పశువులకు వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండి వ్యాక్సినేషన్ అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు పద్ధతిలో ఎంపిక అయిన మెడికల్ ఆఫీసర్ల తుది ఎంపిక జాబితా విడుదల



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 30:**కాంట్రాక్టు పద్ధతిలో ఎంపిక అయిన మెడికల్ ఆఫీసర్ పోస్టుల తుది ఎంపిక జాబితాను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల కోసం విడుదల చేశారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్సైట్లో పొందుపరిచారు.

ఎంపికైన అభ్యర్థులు తగిన ఒరిజినల్ సర్టిఫికేట్లతో కౌన్సిలింగ్కు హాజరుకావలసిందిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి సూచించారు.

కౌన్సిలింగ్ 01-08-2025 ఉదయం 11:00 గంటలకు ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసు కాంప్లెక్స్, అంటాపల్లి, మొదటి అంతస్తు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించబడుతుంది. ఎంపిక అయిన అభ్యర్థులు తమ విద్యా అర్హతల, బోనోఫైడ్, స్థిర నివాసం (నేటివిటీ), కుల ధృవీకరణ పత్రాలు సహా అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లను తప్పకుండా తీసుకురావలెను. నిర్దేశిత సమయానికి హాజరు కావాలని డా. సి. ఉమా గౌరి సూచించారు.

# డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన మెదక్ ఆర్డీఓ రమాదేవి



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 30(ప్రజాబలం)మెదక్ జిల్లా:మెదక్**/స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్గా మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి లభించింది ఇటీవల ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్లగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46 మందికి పదోన్నతి కల్పించింది. ఇందులో మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి రావడం పట్ల వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు,పదోన్నతి పొందిన రమాదేవికు జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిపూల మొక్క అందించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తుందని రెవెన్యూ పరంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడంలో రమాదేవి సేవలు. అభినందనీయమన్నారు.

# సంగారెడ్డి నియోజకవర్గంలో 50.08 కిలోమీటర్ల మేర నూతన రోడ్లు

## పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్ష



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 30(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ దీపక్, సురేష్ లతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్షించారు,హైబ్రిడ్ అన్న్యూనిటీ మోడ్ విధానం ద్వారా మంజూరు అయిన రోడ్లను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వివరించారు,పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సంగారెడ్డి నియోజకవర్గం లోని 15 రోడ్లకు 50.08 కిలోమీటర్ల మేరా మొదటి దశలో రోడ్లు మంజూరు గతంలో ఎస్ డిఎఫ్, ఏంఆర్ఆర్ ద్వారా మంజూరు అయ్యి ఇంకా మిగిలిపోయిన పనులను హామ్ పద్ధతిలో పనులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు నియోజకవర్గంలో హైబ్రిడ్ అన్న్యూనిటీ మోడ్ ద్వారా మంజూరు అయిన రోడ్లు.మోమిన్ పెట్ పిడబ్లుడి రోడ్ (సదాశివపేట) నుంచి అనంతసాగర్ పిడబ్లుడి రోడ్ వియా సిద్ధాపూర్,ఎన్.హెచ్ 65 టు మిర్జిపేట్ వయా ఆరూర్,సదాశివపేట టు మాచిరెడ్డిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వయ వెంకటాపూర్,అనంతసాగర్ పిడబ్లుడి రోడ్డు టు సదాశివపేట వయ రెజింతల్,పిడబ్లుడి రోడ్డు టు ఎదుర్గూడెం,గొల్లపల్లి టు పరమేశ్వర గుట్ట,పిడబ్లుడి రోడ్డు టు కొండాపూర్ మండల్ లిమిట్స్ నగ్సన్ పల్లి విలేజ్,బైపాస్ ఆరిఫ్ ఎన్ హెచ్ 65 టు ఎస్.ఎన్.ఎ పిడబ్లుడి రోడ్డు వయ చిమ్నాపూర్,సంగారెడ్డి నుంచి తాళ్ళపల్లి, శంకర్ పల్లి పిడబ్లుడి రోడ్డు టు చేర్యాల,మామిడిపల్లి నుంచి తునికిల్లా తండా వయ గొల్లగూడెం తండా,ఇస్మాయిల్ ఖాన్ పెట్ పిడబ్లుడి రోడ్డు టు ఎర్దనూర్,శంకర్ పల్లి పిడబ్లుడి రోడ్డు టు కలివేముల చెర్లగూడెం పిడబ్లుడి రోడ్డు,మారేపల్లి టు సిఎచ్ కోనాపూర్. మిగిలిన రోడ్డు పనులను హైబ్రిడ్ అన్న్యూనిటీ మోడ్ ద్వారా రెండో దశలో పనులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు,ఫేస్ టూ లో మలపాడు ఏటిగడ్డ సంఘం బొబ్బిలిగామా,ఎల్లారం, ఇంకెపల్లి నుంచి ఆత్మకూరు,నిజాంపూర్ నుంచి కోల్కర్,పొట్టిపల్లి టూ ఆత్మకూరు,పెద్దాపూర్ టూ వెల్టూర్ గ్రామ పరిధిలోని ఎల్లమ్మ గుడి నుంచి ఎస్సీ కాలనీ వరకు పెండింగ్ ఉన్న రోడ్డు పూర్తి చేయాలి,ముబారక్ గ్రామ పరిధిలో చేర్యాల నుంచి ఇంద్రకరణ్,ఇంద్రకరణ్ నుంచి ఓడిఎఫ్ రోడ్డు పనులు రెండో దశలో పూర్తి చేయాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

## మార్కెట్ నుండి శ్రీపతి నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 30:మందమర్రి మార్కెట్ ఏరియా నుండి భగత్ సింగ్ నగర్, శ్రీపతి నగర్, దీపక్ నగర్, 2 వ జోన్ లకు వెళ్లే ప్రధాన రహదారిని సీసీ రోడ్డుగా నిర్మించేందుకు సింగరేణి యాజమాన్యం సుముఖత వ్యక్తం చేసినట్లు గుర్తింపు సంఘం కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు సివిల్ అధికారులతో కలిసి వార్డులో పర్యటించారు. జీఎం స్థాయి స్ట్రక్చర్ మీటింగ్ లో ప్రతిపాదన మేరకు సీసీ (సిమెంటు) రోడ్డు వేయడానికి యాజమాన్యం ఒప్పుకోగా బుధవారం సివిల్ అధికారులు కాలనీలో పర్యటించి ఎలాంటి ఆటంకాలు జరగకుండా రోడ్డు వేయడానికి సహకరించాలని కోరారు.15 పీట్ల వెడల్పుతో రోడ్డు వేయడానికి టెండర్ ద్వారా అప్రూవ్ తీసుకొని వేస్తామని సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు. సిమెంట్ రోడ్డు వేయడానికి కృషి చేసిన సివిల్ అధికారులకు, ఏరియా జిఎం కు గుర్తింపు సంఘం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాదుని సుదర్శనం, బ్రాంచి జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, సివిల్ డిపార్ట్మెంట్



పిట్ కార్యదర్శి కలవల శ్రీనివాస్, స్టోర్ పిట్ కార్యదర్శి ఓదెలు, సిపిఐ పార్టీ నాయకులు రాయబారపు వెంకన్న, ఎం.డి రసూల్, బియ్యాల పద్మ, సాధనవేణి ప్రభాకర్, బస్తీ వాసులు రామసాని సోమయ్య, రామసాని శేఖర్, సుంకరీ లక్ష్మణ్, ఓడ్నాల శంకర్, ముద్రగోల కొమురయ్య లు పాల్గొన్నారు.

## ఆర్థిక చేరికలు లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంప్

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ అపర్ణా రెడ్డి





ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 30 : ఆర్థిక చేరికలు లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో స్యాచురేషన్ క్యాంపులను సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ అపర్ణారెడ్డి తెలిపారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలోని రైతు వేదికలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బ్యాంకుల మేనేజర్లతో కలిసి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ మేనేజర్ మాట్లాడుతూ... డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డి.ఎఫ్.ఎస్.)ఆదేశాల ప్రకారం ఆర్థిక చేరికలు లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంపులను దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని,ఇందులో భాగంగా గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని,అర్హులైన వారు భీమా పథకాలలో చేరాలని, ఉపాధిహామీ పథకం కార్మికులకు ప్రధానమంత్రి ఎస్.బి.వై.భీమా చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ద్వారా ప్రతి ఒక్కరికి జీరో బ్యాలెన్స్ ఖాతా తెరవడానికి అవకాశం కల్పించడం జరిగిందని,ఈ ఖాతాలతో ఎ.టి.ఎం.ల ద్వారా 2 లక్షల ప్రమాధ భీమా రక్షణ కల్పించడం జరుగుతుందని, పి.ఎం.ఎస్.బి.వై. లో 20 రూపాయల వార్షిక ప్రీమియంతో ప్రమాద మరణానికి 2 లక్షల భీమా, పి.ఎం.జె.జె.బి.వై.లో 436 రూపాయల వార్షిక ప్రీమియంతో సహజ మరణానికి 2 లక్షల భీమా, ఎ.పి.వై. నెలవారి పెన్షన్ పథకంలో నెలకు 1 వేయి రూపాయల నుండి 5 వేల రూపాయల వరకు పెన్షన్ (వయస్సు ఆధారంగా ప్రీమియం)పొందవచ్చని తెలిపారు.ఆర్.బి.ఐ. మార్గదర్శకాల ప్రకారం ప్రతి 2, 8, 10 సంవత్సరాలకు కె.వై.సి.అప్డేట్ చేసుకోవాలని, బి.సి. పాయింట్లు,బ్యాంక్ శాఖలు, ఎ.టి.ఎం., ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్మ్-కె.వై.సి. చేసుకోవచ్చని తెలిపారు. డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ భద్రత అవసరమని, బ్యాంకింగ్, వ్యక్తిగత సమాచార రక్షణ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ సంబంధిత ఓ.టి.పి.,పాస్వర్డ్, ఎ.టి.ఎం.పిన్ ఎవరితో పంచుకోవద్దని తెలిపారు. రైతులకు,వ్యాపారులకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అవసరమైన రుణ సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 50 లక్షల రూపాయల రుణం చెక్కును అందజేశారు.హాజీపూర్కు చెందిన బ్యాంక్ ఖాతాదారు కంకుల లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా పి.ఎం.జె.జె.బి.వై. భీమా పథకంలో సభ్యుడు కావడంతో 2 లక్షల రూపాయల భీమా మొత్తాన్ని నామినీ కంకుల పోచయ్యకు అందించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ, ఎ.పి.ఎం.రాజన్న,బ్యాంక్ అధికారులు అభిమన్యు, సతీష్,సి.ఎఫ్.ఎల్. కౌన్సిలర్లు,స్వయం సహాయక సంఘాల మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అరచేతిలో గ్రేటర్ హైదరాబాద్

హైదరాబాద్, జూలై 30, హైదరాబాద్ నగర పౌరులకు శుభవార్త. జీహెచ్ఎంసీ త్వరలో 'ఒక నగరం.. ఒక వెబ్సైట్.. ఒక మొబైల్ యాప్' నినాదంతో కొత్త డిజిటల్ వేదికను ప్రారంభించనుంది. దీని ద్వారా ఇంట్లో నుంచే మొబైల్ ఫోన్ ద్వారా అన్ని పౌర సేవలు పొందవచ్చు, ఫిర్యాదులు చేయవచ్చు. ఫోన్ నంబర్తో లాగిన్ అయి ఆస్తిపన్ను, జనన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు వంటి వివరాలను చూసుకోవచ్చు, డౌన్లోడ్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న సేవల్లోని లోపాలను సరిచేస్తూ, మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే ఈ కొత్త వేదిక లక్ష్యమని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.హైదరాబాద నగరవాసులకు గుడ్న్యూస్. ఇక నుంచి ఇంటి నుంచే పలు రకాల పౌర సేవలు పొందవచ్చు. పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు 'ఒక నగరం.. ఒక వెబ్సైట్.. ఒక మొబైల్ యాప్' నినాదంతో సరికొత్త డిజిటల్ వేదికను జీహెచ్ఎంసీ త్వరలో ప్రారంభించనుంది. దీని ద్వారా ప్రజలు జీహెచ్ఎంసీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే తమ మొబైల్ ఫోన్ ద్వారా అన్ని పౌర సేవలను పొందవచ్చు, సమస్యలపై ఫిర్యాదులు కూడా చేయవచ్చు.వినియోగదారులు తమ ఫోన్ నంబర్తో లాగిన్ అవ్వడం ద్వారా ఆ నంబర్కు అనుసంధానించబడిన అన్ని వివరాలు ఒకేచోట చూసుకోవచ్చు. వీటిలో ఆస్తిపన్ను, ఇంటి నిర్మాణ అనుమతులు, పెంపుడు జంతువుల లైసెన్స్, జనన ధ్రువీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్స్,గుత్తేదారుల కాంట్రాక్టులకు సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్లు, క్రీడలకు సంబంధించిన సభ్యత్వాలు వంటివి ఉంటాయి. అవసరమైనప్పుడు ఈ వివరాలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. కొన్ని రకాల సేవలకు ఆన్లైన్ దరఖాస్తులు కూడా అందుబాటులోకి వస్తాయి. ఫిర్యాదుల పరిష్కారం కోసం సమీకృత కంట్రోల్ రూమ్ను కూడా ఏర్పాటు చేయనున్నారు.ప్రస్తుతం జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తిపన్ను దరఖాస్తులన్నీ డిజిటలైజ్ అయ్యాయి. జీహెచ్ఎంసీ వెబ్సైట్, మైజీహెచ్ఎంసీ మొబైల్ యాప్లో ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. అయితే, ఈ సేవల్లో కొన్ని పరిమితులు, లోపాలు ఉన్నాయని, అవి పూర్తిస్థాయిలో ప్రజలకు ఉపయోగపడటం లేదని గుర్తించారు. ఈ లోపాలను సరిచేసి, మరిన్ని అదనపు ఫీచర్లతో కొత్త వేదికను తీసుకురావాలని కమిషనర్ కర్ణన్ నిర్ణయించారు. వినియోగదారులకు ఫోన్ నంబర్తో ప్రత్యేక ఖాతా ఉండేలా, వారికి సంబంధించిన సర్టిఫికెట్లు, రసీదులు కనిపించేలా సాఫ్ట్వేర్ను రూపొందించాలని ఆయన సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్)ని ఆదేశించారు. ఈ కొత్త వేదిక ద్వారా పౌర సేవలు మరింత సులభతరం, పారదర్శకం అవుతాయని ఆశిస్తోంది.ఇక హైదరాబాద్ జిల్లా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించడానికి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వాట్సప్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను ప్రారంభించారు. ఇకపై ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండానే, 74166 87878 అనే వాట్సాప్ నంబర్కు నేరుగా పంపవచ్చు. ఈ వ్యవస్థ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వేగవంతమైన సమాచార మార్పిడిని సులభతరం చేస్తుందని అధికారులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో.. బిజెపి జెండా..



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జులై 30( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:మర్పల్లి/మండలం పరిధిలో బిజెపి నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యంగా కాంగ్రెస్ ,బిఆర్ఎస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు స్థానిక సంస్థల ఎన్నికలు గెలుపు కోసం పార్టీ నిర్దేశించిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు కోప్పుల రాజశేఖర్ రెడ్డి ఎస్సీ మెర్చ రాష్ట్ర కార్యదర్శి పెద్దింటి నవీన్దిశ కమిటీ సభ్యులు వండ్ల నందు పట్లూర్/మర్పల్లి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని,నాయకులు, కార్యకర్తలకు బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో కాషాయ జండా రెపరెపలాడించాలని అన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు పట్లోళ్ల రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం పట్లూరు పరిధిలోని ప్రైవేట్ గార్డెన్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక కార్యక్రమం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పడానికి సమయం ఆసన్నమైందని, పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల గడ్డమీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరేసిన విధంగానే స్థానిక సంస్థల్లో కూడా కాషాయ జెండా ఎగరబోతుందని దీమ వ్యక్తం చేశారు. నేడు భారతీయ జనతా పార్టీ గ్రామాల్లో బలమైన శక్తిగా అవతరించిందని అన్నారు. గ్రామాల్లో జరిగే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయనే విషయం ప్రజలందరికీ అర్థమైందని ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని, అందుకే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని అక్కున చేర్చుకునే పరిస్థితిలో ఉన్నారన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ ను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని, ఆరు గ్యారంటీలు,420 హామీలతో, అడ్డగోలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ముచ్చట్లు అన్ని ఉద్దర ముచ్చట్లే అన్నారు. చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉంటే, నేడు ఆ సర్పంచుల గోడు పట్టించుకోని పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాలు, మండలాల అభివృద్ధి కోసం ఉద్ధరించి చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని ప్రజలకు వివరించాలన్నారు.

కాంగ్రెస్ 20 నెలల పాలనలో నిత్యం ఏదో ఒకచోట విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరుగుతున్న, విద్యార్థులను పట్టించుకునే పరిస్థితిలో కాంగ్రెస్ లేదన్నారు,అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసరా పెన్షన్లు 4 వేలకు, వికలాంగులకు 6వేలకు పెన్షన్లు పెంచుతామని చెప్పి పింఛన్దారుల హామీని అమలు చేయకుండా కాంగ్రెస్ తప్పించుకొని తిరుగుతుందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ,ఆగస్టు 2 న బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ ఆధ్వర్యంలో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిపై ధర్నా బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బీసీలపై కాంగ్రెస్ కపట నాటకమని, అలవికాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని ఆటకెక్కించిందని బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఆగస్టు రెండో తేదీన హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలానికి సంబంధించిన బీసీలు అధికంగా తరలిరావాలని పిలిపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివరాజ్ ,మండల ఎన్నికల ఇంచార్జీ యాదవ రెడ్డి,బాలారం గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ కుమార్, నాగన్న,అన్నపూర్ణ, మహేశ్వరి, జంగం జైపాల్, మహేష్, శివ,మధు, సంగమేశ్వర్,అమర్ నాథ్, గోవర్ధన్ రెడ్డి, నరేష్ , గణేష్, మహేందర్ రెడ్డి సుభాష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### సబ్ సెంటర్ల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 30: (ప్రజాబలం ప్రతినిధి)సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 16 పి.హెచ్.సి సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలలో 3 పి.హెచ్.సి లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని,మరో పి.హెచ్.సి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, గంభీర్ రావు పేట రూఫ్ దశలో ఉందని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాకు మంజూరైన 16 సబ్ సెంటర్ల మంజూరు కాగా 5 సబ్ సెంటర్ల నిర్మాణానికి స్థల సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న కలెక్టర్ సంబంధిత మండల తహసిల్దార్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి భూ సమస్యలను
పరిష్కరించారు. పి.సెచ్.సి సబ్ సెంటర్ నిర్మాణ పనులు అదేవిధంగా గంభీరావుపేట్ పిహెచ్సి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.పి.హెచ్.సి, సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు అందుబాటులో పెట్టిందని, పనులు ఆలస్యం కాకుండా ప్రత్యేక చొరువతో పని చేయాలని అన్నారు. అగ్రహారం, తిప్పపూర్ బస్టాండ్ ప్రాంతంలో కొత్త సబ్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో ఈ ఈ పి ఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 30: (ప్రజాబలం ప్రతినిధి)నిబంధనల ప్రకారం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ మేరకు పశు కళ్యాణ్ సమితి ని వెటర్నరీ ఆసుపత్రుల పర్యవేక్షణ, పశువుల సంక్షేమం నిమిత్తం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. పశు కళ్యాణ్ సమితి ను జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కన్వీనర్ గా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కమిటీలో ప్రతి పంచాయతీ నుంచి డి.పి.ఓ. ను, అదే విధంగా జిల్లా పరిధిలో ఉన్న 4 ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన 13 మండలాలకు 13 మంది సభ్యులను నియమించాలని, పశుసంవర్ధక శాఖ తరపున అధికారులను కమిటీలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లాలోని పశువుల ఆరోగ్య స్థితిగతులను మెరుగు పర్చడం, వెటర్నరీ ఆసుపత్రుల అభివృద్ధి, ఆధునీకరణకు కృషి, పశు వైద్య కార్యక్రమాల నిర్వహణలో సహకారం, పశు వైద్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజలను విస్తృతంగా పాలనలో భాగస్వామ్యం చేయడం లక్ష్యంగా పశు కళ్యాణ్ సమితి పని చేస్తుందని అన్నారు.జిల్లా స్థాయిలో పశు కళ్యాణ్ సమితి లను సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్ చేాలని, ఎగ్జిక్యూటివ్ కమిటీ నియమించాలని, మార్గదర్శకాలను, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ నోటిఫై చేయాలని అన్నారు. పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు సంబంధించి చేపట్టిన చర్యల రిపోర్ట్ ను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి 15 రోజులలో హెడ్ ఆఫీస్ కు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.వెటర్నరీ హాస్పిటల్స్ నిర్మాణానికి అనువైన స్థలాలను, ఇతర వసతులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి డిపిఓ షరీఫుద్దీన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై తేలని పంచాయితీ...

**అదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి: జూలై 30,** స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి అని రీతిగా వ్యవహరిస్తుండటంతో నిర్మల్ జిల్లాలో రాజకీయ పార్టీలు ఎన్నికలు ఉంటాయా ఉండ యా అనే సందేహం కలుగుతుంది. ఒకవైపు మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని హై కోర్టు ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై పట్టుబడుతున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఇంకా ఒక స్పష్టత రాకపోవడంతో ఆశావాదులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికీ నిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థలైన గ్రామ సర్పంచులతో పాటు ఎంపీటీసీ జెడ్పీటీసీ జిల్లా పరిషత్తుల మున్సిపాలిటీల కాలం ముగిసి ఏడాది కాలం పూర్తికాయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం కారణంగా స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేక ప్రభుత్వ నిధులు రాక పల్లెలు మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చి దాదాపు 21 నెలలు గడుస్తున్న ఎన్నికల నిర్వహణపై దృష్టి పెట్టిన కొన్ని కారణాలవల్ల అది వాయిదా పడుతూ ఉండటం వల్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇతర రాజకీయ పార్టీల నేతలు ఆశావాదులు నిరాశ నిస్పృలకు గురవుతున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికా రులకు రావడంతో తమకు పదవులు దక్కుతాయని ఆశపడ్డ కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎన్నిక లు జరగకపోవడంతో ఎన్నికల కోసం వేచి చూడవలసిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఇప్పటికీ ఆదేశాలు ఇవ్వడంతో నిర్మల్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు 90% ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపా రు.జిల్లా పంచాయతీ జిల్లా పరిషత్ మున్సిప ల్ శాఖల ఆధ్వర్యంలో ఇప్పటికీ ఓటర్ల జాబితా వార్డుల విభజన ఎన్నికల సిబ్బందికి శిక్షణ పోలింగ్ సామాగ్రి పోలింగ్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు ఇలా అన్ని రకాల ప్రక్రియను పూర్తి చేసి చేశారు ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఎప్పుడు షెడ్యూల్ ప్రకటించడం దాన్ని నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టారు. పోలీస్ శాఖ సమషాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల నిర్వహణకు పోలీసు సిబ్బంది కూడా సిద్ధంగా ఉంచారునిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల గ్రామపంచాయతీ ఎంపీటీసీ జడ్పీటీసీ జిల్లా పరిషత్ మున్సిపల్ ఎన్నికలను రెండు విడుదల నిర్వహించేందుకు అధికారులు ప్రతిపాద నలను సిద్ధం చేశారు. జిల్లాలో నిర్మల్ భైంసా డివిజన్లో ఉండగా మొత్తం 18 మండలాలు ఉన్నాయి. 400 గ్రామ పంచాయతీలు ఉండ గా మొదటి విడుదల నిర్మల్ డివిజన్లోని 198, రెండో విడత లో భైంసా డివిజన్లోని 202 గ్రామపంచాయతీలో ఎన్నికలు నిర్వహించేలా చర్య లు చేపట్టారు హిందువుగాను 33 68 పోలింగ్ కేంద్రాలు 113 క్లస్టర్లు ఏర్పాటు చేశారు.జిల్లా లో మొత్తం 4, 46, 2019 ఓటర్లు ఉండగా ఎన్నికలకు ఓటర్ జాబితాను కూడా సిద్ధం చేశారు. అలాగే ఎంపీటీసీ ఎన్నికల విషయానికొస్తే మొత్తం 157 ఎంపీటీసీ స్థానాలు ఉండ గా నిర్మల్ డివిజన్లో 63 రెండో విడత కింద భైంసా డివిజన్లో 90 ఎంపిటిసి స్థానాలకు రెం డు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జెడ్పీటీసీల విషయానికి వస్తే మొత్తం 18 జెడ్పిటిసి లకు గాను మొదటి విడత కింద నిర్మల్ డివిజన్లోని 9 రెండవ విడత కింద భైంసా డివిజన్లోని 9 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వ హించే విధంగా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారునిర్మల్ జిల్లాలో ఒకవైపు ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికారులు మాత్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌పై స్పష్టత రాకపోవడంతో ఆశావాదులు తమకు అనుకూలంగా రిజర్వేషన్లు వాస్తాయో లేదో అన్న బెంగ పట్టుకుంది. గత ఎన్నికల్లో ఖరారైన రిజర్వేషన్ల ప్రతిపాదికన ఎన్నికల నిర్వహిస్తారా లేక కొత్త రిజర్వేషన్లను అమలు చేస్తారా అన్న అంశంపై ప్రభుత్వం నిర్ణయం పై ఆధారపడి ఉంది.ప్రభుత్వం మాత్రం జనాభాలో దామాషా పద్ధతిలో అధిక జనాభా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇప్పటికి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా దాన్ని అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించడంతో అది ఎప్పటి వరకు సాధ్యమవుతుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అయితే ఇప్పటికి కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లపై ఒత్తిడి తీసుకొస్తుంది. ఒకవేళ ప్రభుత్వం ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించే అవకాశం ఉండడంతో కొత్త రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరుగుతాయి అన్న ప్రచారం నిర్మల్ జిల్లాలో జోరుగా సాగుతుంది. జిల్లా వ్యాప్తంగా రాజకీయ పరిణామాలను గమనిస్తే మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా ఖానాపూర్లో అధికార పార్టీ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రాతినిధ్యం వైస్తుండగా నిర్మల్ ముధోల్ లో బిజెపి ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి రామారావు పటేల్ ప్రాతినిత్యం వహిస్తున్నారు. దీనికి తోడు భారత రాష్ట్ర సమితి కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలపై ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో ఎండగట్టి తన ఉనికిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తుండడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముక్కోణపు పోటీ ఉంటుందని మూడు పార్టీల మద్దతు ధరలు ఇప్పటినుండి తమ రాజకీయ కార్యచరణను అమలు చేస్తున్నారు

# భరతమాత ముద్దుబిడ్డ,స్వాతంత్ర సమరయోధులు సర్దార్ ఉద్దం సింగ్

## -నేడు ఆయన బలిదాన దినోత్సవం




1919 ఏప్రిల్ 13 పంజాబ్ లోని అమృతసర్ లో జలియన్ వాలాబాగ్ అనే చిన్నతోటలో రౌలత్ చట్టానికి వ్యతిరేఖంగా శాంతియుతంగా సభ జరుపుకుంటున్న అమాయకప్రజలపై జనరల్ డయ్యర్ ఆధర్యంలో విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో దాదాపు వెయ్యిమంది మరణించారు. రెండువేలమంది క్షతగ్రాతు?లైనారు. ఇది అత్యంత ఘోరమైన సంఘటన గా చరిత్రలో మిగిలిపోయింది..ఆ రోజు ఆ సభలో మంచినీరు సరఫరా చేయడానికి ఒక అనాధశరణాలయం నుండి 19 యేండ్ల కుర్రాడు వచ్చాడు.. జరిగిన దురంతం చూసి చలించిపోయాడు. నేలమీదపరుండి ప్రాణాలు కాపాడుకున్న ఆ కుర్రాడు..శవాల గుట్టలను చూసి కోపంతో వణికిపోయాడు.. కంటినిండానీరు ఉబికివస్తుండగా ఆ తోటలోని రక్తం అంటినమట్టిని తీసుకొని “ఈ దురంతానికి కారకుడైన వ్యక్తులను చంపేదాకా నేను చావను”అంటూ ప్రతిజ్ఞ చేశాడు.దీనికి కారకులైన డయ్యర్స్ ను వెతుకుంటూ బయలుదేరాడు. తుపాకీ కాల్చుడం నేర్చుకున్నాడు. కొన్నిరోజులు భగత్ సింగ్ తో కలిసి విప్లవకార్యక్రమాలలో పాల్గొన్నాడు..డయ్యర్స్ లో ఒకరైన ఫ్రాన్సిస్ డయ్యర్ 1927లో భారత్ లోనే చనిపోయాడు. దానితో జనరల్ ఓ డయ్యర్ ను చంపేందుకు ఇంగ్లండ్ పయనమవ్వాలనుకుంటున్న సమయంలో భగత్ సింగ్ తో పాటు ఆయనను అరెస్ట్ చేశారు.తన కళ్ళముందే భగత్ సింగ్ ను ఉరితీయడం చూసి హతాసుడైనాడు. 1932లో విడుదలైన తర్వాత ఇంజనీరింగ్ చదవాలని ఇంగ్లండ్ పయనమైనాడు. పేరు మార్చుకుంటూ జనరల్ ఓ డయ్యర్ ను వెంటాడసాగాడు.. దీనికోసం చాలా కష్టాలు పడ్డాడు. ఆకలితో నిద్రలేని ఎన్నో రాత్రులు గడిపాడు. ఒకరోజు ఓ డయ్యర్ ఒక కాన్ఫరెన్స్ కు హాజరుకాబోతున్నట్లు సమాచారం అందిందతనికి. ఎంతో కష్టపడి ఎంట్రీ పాస్ సంపాదించాడు...ఒకపుస్తకంలో పిస్టల్ పట్టేటట్లు కాగితాలను కత్తించి అందులో దానిని దాచాడు. ఏమీ ఎరగనట్లు ఓ డయ్యర్ సభకు వెళ్ళాడు. సభలో ఓ డయ్యర్ ను వీరుడు,ధీరుడంటూ పొగిడేస్తున్నారు...అది వింటున్న ఆ యువకుడి రక్తం సలసలలాడసాగింది. జలియన్ వాలా బాగ్ లో అమాయకుల ఆర్తనాదాలు గుర్తుచ్చాయి..రక్తమడుగులో గిలగిలకొట్టుకుంటూ ప్రాణాలిడుస్తున్న అభాగ్యులు గుర్తుకొచ్చారు..ఇంతలో డయ్యర్ ప్రసంగం ముగిసింది. ఆయనను అభినందించాడానికి జనాలు ఆయన దగ్గరకు వెళుతున్నారు. ఆ యువకుడి కూడా గంభీరంగా లేచి పుస్తకం చేతబట్టుకొని డయ్యర్ దగ్గరకు వెళుతున్నాడు. నిశితంగా గమనిస్తున్న ఓ డయ్యర్ ఆ యువకుడి వేషధారణను చూసి ఏదో గుర్తుకొస్తున్నట్లు అనిపించి అప్రమత్తమయ్యే లోపలే పుస్తకంలోని పిస్టల్ మెరుపువేగంతో తీయడం,అంతే వేగంతో ఓ డయ్యర్ పై గుళ్ళ వర్షం కురిపించడం జరిగిపోయింది. జనరల్ ఓ డయ్యర్ నేలకొరిగాడు. ఎవరినైతే నా బానిసలు..వారి ప్రాణాలు నేను పెట్టిన బిక్ష అంటూ జలియన్ వాలాబాగ్ కాల్పుల తర్వాత గర్వంగా అన్నాడో...ఆ సంఘటనలోని వ్యక్తి చేతిలోనే ప్రాణాలు విడిచాడు.ఇది 1940 జూలై 13న జరిగింది.ఓ.డయ్యర్ ను చంపిన తరువాత ఈయనను చంపడానికే నేను ఇన్నిరోజులు బతికాను. ఇంక నన్ను ఏమైనా చేసుకోండి అంటూ లొంగిపోయాడాయువకుడు... ఇంతకీ ఆ యువకుడి పేరేమిటో తెలుసా? షంషేర్ ఉద్దామ్ సింగ్... ఆ విప్లవవీరుడి వర్ధంతి సందర్భంగా.. అమర వీరునికి నమః సుమాంజలి!!!ఉద్దమ్ సింగ్ పంజాబ్ లోని సంగ్రూర్ జిల్లా లోని సునం తెహసీల్ కు చెందిన కలన్ గ్రామంలో డిసెంబర్ 26 1899న జన్మించాడు..1940 జూలై 31 (వయసు 40) కారాగారము, యునైటెడ్ కింగ్డమ్ లో ఉరితీయబడ్డారు. కోర్టులో ఉదంసింగ్ ప్రసంగం.. నేనే చేశాను ఈ హత్య ఎందుకు అంటే అతని మీద నాకు పగ నేను అతనిని చంపే అంత తప్పు చేసాడు నా దెశ ప్రజల ఆత్మ ను భంగపరచాడు అందుకనే వాడిని చంపి వేసాను అందుకోసం 21 సం!! లు వేచి చూసాను నేను ఈ పని చేసినందుకు సంతోషంగా ఉన్నాను నేను మరణంకు భయపడలేదు. నేను నా దేశం కోసం మరణిస్తున్నాను.

# జీతాల కోసం ఎదురుచూపులు

హైదరాబాద్, జూలై 30, చేసిన పనికి ఒకవైపు జీతం రాక.. మరోవైపు ఈ విద్యాసంవత్సరానికి కొంతమంది ఉద్యోగాలు రెన్యువల్ కాక గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టు కాళ్లరి గేలా తిరుగుతున్న సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో నాలుగు నెలలకు సం బంధించిన జీతాలు ఇంతవరకూ విడుదల కాలేదు.దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు పడుతున్నారు. అప్పుచేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు.

అధికారులకు తమ గోడు చెబుదామని హైదరాబాద్ రావాలన్నా దారి ఖర్చులకు డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. దాదాపు ఎనిమిది నెలలుగా జీతాల్లేక గెస్ట్ అధ్యాపకులు కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత విద్యాసంవత్సరంలో 1,654 మంది గెస్ట్ అధ్యాప కులు విధులు నిర్వర్తించేవారు. అయితే వీరికి 2024 విద్యాసంవత్సరంలో డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల వేతనాలు నూతన విద్యాసంవత్స రం ప్రారంభమై ఆగస్టు నెల రావొస్తున్నా తమ బ్యాంకు ఖాతాల్లో జమకా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1,654 మంది గెస్ట్ అధ్యాపకులు పన్నెండేళ్ల నుంచి పనిచేస్తున్నారు. వీరికి పీరియడ్ విధానంలో వేతనం చెల్లిస్తున్నారు. పీరియడ్ కు రూ.390 చొప్పున ఏడాది మొత్తం 72 పీరియడ్లను బోధిస్తారు. నెలకు వీరికి వచ్చే వేతనం రూ.28,080 మాత్రమే. పైగా వీరికి పది నెలల వేతనం మాత్రమే చెల్లిస్తారు.ఇలా చాలీచాలని వేతనాలతో కాలేజీ ల్లో ప్రభుత్వ లెక్చరర్లతో సమానంగా విధు లు నిర్వర్తించడమే కాకుండా అకాడమిక్ పనులలోనూ కాలేజీలకు సహకరిస్తూ కాలేజీల అభివృద్ధికి పనిచేస్తున్నారు. వచ్చేవే అర కొర జీతాలు..పైగా వాటిని కూడా సమయానికి ఇవ్వకుంటే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో జూనియర్ కాలేజ్ గెస్ట్ లెక్చరర్లకు 12 నెలలకు గానూ నెలసరి వేతనం అమలు చేస్తూ.. నెలకు రూ.42వేల వేతనంతో పాటూ ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది. ప్రభు త్వం ఏర్పాటై 18 నెలలవుతున్నా ఇంతవరకూ హామీ అమలుకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత విద్యాసంవత్సరం నాలుగు నెలల పెండింగ్ వేతనాల ఫైల్ ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉందని గెస్ట్ అధ్యాపక సం ఘాల నేతలు చెబుతున్నారు. గతేడాది డిసెంబర్‌లోనే ఈ నాలుగు నెలలకు బడ్జెట్ కేటా యించాలని ఇంటర్ విద్యాశాఖ ఫైల్‌ను పం పించింది. కానీ ఇంతవరకూ బడ్జెట్‌ను విడుదల చేయలేదు. రెండు నెలలుగా ఆర్థిక శాఖ వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉంది. దీనిపై అధికారులు, మంత్రులను కలిసినా ఫలితం లేకుం డా పోయిందని అధ్యాపకులు వాపోతున్నా రు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే గత సంవత్సరం 1,654 మంది గెస్ట్ లెక్చరర్లను కంటిన్యూ చేశారు. కానీ 2024-25 విద్యా సంవత్సరంలో టీజీపీఎస్సీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా 1,256 రెగ్యులర్ లెక్చరర్లకు మార్చి నెలలో అపాయింట్ మెంట్స్ ఇవ్వడంతో కొత్తవారు విధుల్లో చేరారు. అయితే రెగ్యులర్ లెక్చరర్ల రాకతో గత 12 సంవత్సరాలుగా కాలేజీల్లో విధులు నిర్వర్తిస్తున్న గెస్ట్ లెక్చరర్లు ఉపాధి కోల్పోవాల్సి వస్తోంది.ఈ సమస్యను అధికారుల దృష్టికి వారు తీసుకెళ్లడంతో 1,654 మందిలో 1,256 మంది పో నూ మిగిలిన వారికి మాత్రమే ఉద్యోగాలు రెన్యువల్ చేస్తామని అంటున్నారు. అయితే ఈ 1,654లో దాదాపు 580 మందిని ఈ నూతన విద్యాసంవత్సరం నుంచి విధుల్లో క ంటిన్యూ చేస్తున్నారు. కానీ మిగిలిన వారిని మాత్రం ఇంతవరకూ ఉద్యోగాల్లోకి తీసుకోలేదని గెస్ట్ అధ్యాపకులు చెబుతున్నారు.అ ందరినీ తీసుకుంటామని ప్రభుత్వం తమకు హామీ ఇచ్చిందని, దానిప్రకారమే మిగిలిన 1,000 మందికిపైగా ఉన్న అందర్నీ రెన్యువ ల్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పది, ప న్నెండేళ్ల నుంచి దీన్నే నమ్ముకొని ఉన్నామని, ఒకేసారి ఉద్యోగాల నుంచి తీసేస్తే తాము ఎ లా బతకాలని అధికారులను నిలదీస్తున్నా రు. రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా 18 జూనియర్ కాలేజీలు ఏర్పాటయ్యాయి.

విద్యార్థు ల సంఖ్య ఎక్కువగా ఉన్న కాలేజీల్లో పో స్టులు అదనంగా క్రియేట్ చేసి తమను స ర్దుబాటు చేయాలని కోరుతున్నారు. గత విద్యాసంవత్సరానికి సంబంధించి నాలుగు నెలల వేతనాలు ఇంతవరకూ పెండింగ్‌లోనే ఉన్నాయి. బడ్జెట్ ఫైల్‌ను గతేడాది డిసెంబర్‌లోనే పంపినప్పటికీ బడ్జెట్ విడుదల చేయలేదు. ఎనిమిది నెలల నుంచి జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. ఫైల్ గత రెండు నెలలుగా ఆర్థిక శాఖ వద్దనే పెండింగ్‌లో ఉంది.వెంటనే పెండింగ్ వేతనాలకు సంబంధించిన బడ్జెట్ విడుదల చేసి మాకు న్యాయం చేయాలి.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మర్పల్లి ఎస్సై రవూఫ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూలై 30 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం సిరిపురం హాస్టల్ సంక్షేమ అధికారి తుల్జారామ గౌడ్ బుధవారం మర్పల్లి మండలంలో పిల్లిగుండ్ల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ చట్టం బాలవిహావాల నిరోధక చట్టం వంటి వాటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు 18 ఏళ్ల లోపు పిల్లలను చదివించాలని వారు సూచించారు పనిలో పెట్టుకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు బాల్యవివాహాల చట్టం గురించి వివరిస్తూ బాలికలకు 18 ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లిళ్లు చేయాలన్నారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు మర్పల్లి ఆర్ ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ వరకట్నం వేధింపులకు గురైన మహిళలకు వరకంట వేధింపుల చట్టం ఉందని ఆ చట్టం గురించి మహిళలు తెలుసుకోవాలని అన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు బేష్...

**జిల్లా పోలీసు యంత్రాంగం పనితీరు అభినంధనీయం.**
**స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీంతో విజయాలను అందుకోవడం బాగుంది.**
**రానున్న లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా తమ తమ ప్రాంతాలపై దృష్టి సారించాలి.**
**సమాజంలో శాంతిని నెలకొల్పడంలో పోలీసుల పాత్ర చాలా కీలకం.**
**జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన గౌరవ మల్టీ జోన్-2 ఇంచార్జ్ ఐజి.**
**ఐజి తఫ్సీర్ ఇక్బాల్ ఐపిఎస్.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 30(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**బుధవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్-2 ఇంచార్జ్ ఐజి తఫ్సీర్ ఇక్బాల్ ఐపిఎస్.జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ఎస్పీతో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం, పోలీసు పరేడ్ గ్రౌండ్, పోలీసు వాహనాల కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు,రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి ఐజికి వివరించడం జరిగింది,అనంతరం ఐజి పోలీసు అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన పొరుగు రాష్ట్రాల నుండి ప్రభుత్వ నిషేధిత గంజాయి,పొగాకు,గుట్కా వంటివి అక్రమ రవాణా జరగటానికి అవకాశం ఉన్నందున వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని,జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు,జిల్లాలో గంజాయి పండించినా,అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని,మట్కా,పేకాట ఆడుతున్నట్లుగాని గుర్తించినట్లయితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు,సంగారెడ్డి జిల్లా ముఖ్యంగా ఇతర రాష్ట్రాలను కలుపుతూ ప్రధాన రహదారులు ఉండటం వలన నేరస్తులు సులభంగా జిల్లాలో ప్రవేశించి వివిధ రకాల ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు,ఆస్తి సంబంధిత నేరాలకు సంబంధించి ఏ నిర్దిష్టమైన సమయంలో అధికంగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు,ప్రతిరోజు పాపిలోన్ డివైస్ ను వినియోగించి పాత నేరస్తులను గుర్తించాలని, గుర్తించబడిన నేరస్తుల వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు,పోలీసుల యొక్క విధులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని సమర్థవంతంగా విధులను నిర్వహించాలని,సమాజంలో శాంతిని నెలకొల్పడంలో పోలీసుల పాత్ర చాలా కీలకం అన్నారు,అధికారులు సిబ్బంది తమ పరిధిలో గల గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా యువత ఎలాంటి చెడు అలవాట్లకు భానిసలవుతున్నారని గుర్తించాలన్నారు,జరిగిన నేరాన్ని ఛేదించడం కంటే, నేరం జరగకుండా నిరోదించడం చాలా ముఖ్యం అని అన్నారు,వృత్తిపరంగా ఉత్తమ విధులు నిర్వహించిన అధికారులకు ఉన్నత అధికారులచే గుర్తింపు లభిస్తుందన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా పోలీసింగ్ లో మార్పులు తీసుకురావాలని,సిబ్బంది ప్రతి ఒక్కరు కంప్యూటర్ పరిజ్ఞానంపై దృష్టి సారించాలని అన్నారు,రానున్న లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా తమ తమ ప్రాంతాలపై దృష్టి సారించాలని,ఎలక్షన్స్ సజావుగా జరగడానికి కావలసిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు,గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారిని, పాత నేరస్తులని గుర్తించి ముందస్తూగా బైండ్ ఓవర్ చేయాలని చేయాలని అధికారులకు సూచనలు చేశారు,నేరాలు జరగకుండా,జరిగిన నేరాలను చేధించడంలో కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాలు ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని,వివిధ కంపెనీలు, షాప్ లు, పెట్రోల్ పంపులు, ధాబాల వంటి తదితర ప్రాంతాలలో యజమానులతో మాట్లాడి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని అన్నారు,కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆస్థి సంభందిత,సైబర్ నేరాల మరియు ఆయా ప్రాంతాలలో చోటుచేసుకుంటున్న సమస్యల గురించి, ముడనమ్మకాల పై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు,అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐజి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన ఆస్థి సంభందిత నేరాలు జరిగినప్పటికి అట్టి నేరాలను ఛేదించడంలో సంగారెడ్డి జిల్లా పోలీసు మెరుగ్గా పనిచేస్తుందని, గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను జల్లా నుండి అక్రమ రవాణా జరగకుండా నివారించడంలో, జరిగిన నేరాలను ఛేదించడంలో జిల్లాలో ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీంతో విజయాలను అందుకోవడం జరుగుతుంది అన్నారు. ట్రాఫిక్ సమస్యను నివారించడంలో సిగ్నల్స్ ఏర్పాటు,సిసి కెమెరాల ఏర్పాటు చేయడంలో జిల్లా ఎస్పీ చేస్తున్న కృషి జిల్లా యంత్రాంగం పనితీరు అభినంధనీయమని,సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు బేష్ అన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎ.సంజీవ రావ్,డిటిసి అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, డిటిసి డియస్పి సురేందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి, ఎఆర్ డియస్పి నరేందర్, మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్,సబ్-ఇన్స్పెక్టర్స్, ఆర్.ఐలు రామ రావ్,రాజశేఖర్,డానియెల్,శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోదరికి సోదరుల 'రక్షా'బంధన్

# వెలుస్తున్న రాఖీ దుకాణాలు... ప్రారంభమైన సందడి

డాక్టర్ రాగి సహదేవ్ ( సీనియర్ జర్నలిస్టు)







**హైదరాబాద్ జూలై 30 ( ప్రజాబలం )**బీహిందువులు సాంప్రదాయబద్ధంగా జరుపుకునే గొప్ప పర్వదినం రాఖీ పండుగ. దీనిని రక్షాబంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని కూడా పిలుస్తారు .ఈ సంవత్సరం ఆగస్టు 9వ తేదీ శనివారం ఈ పండుగ జరుపుకో నున్నారు . కుల , వర్గం ,ప్రాంతం అని గాని... పేద, మధ్య, సంపన్నులు అని కానీ ఈ పండుగకు భేదం లేదు. అందరూ సమానంగా ఈ పండుగ జరుపుకుంటారు. కుటుంబాల మధ్య సఖ్యత ఏర్పడుతుంది. అనుబంధాలు, బంధుత్వాలు మరింత బలపడతాయి. ఆరోజు ఎక్కడ చూసినా కోలాహలంగా కనిపిస్తుంది. రాఖీ అమ్మే దుకాణాలు ఈ సందర్భంగా ప్రత్యేకంగా వెలుస్తాయి. రాఖీ ల తయారీ కళాత్మకంగా ఉంటుంది. రక రకాల రంగులు, డిజైన్ల లో ఇవి ఆకర్షణీయంగా కనువిందు చేస్తాయి.పది రూపాయల నుండి వందలు, వేల రూపాయల వరకు వీటి ధరలు ఉంటున్నాయి.

మణికట్టు కు రాఖీ

సోదరీ సోదరుల మధ్య పవిత్ర అనుబంధానికి రాఖీ పండుగ ఒక సూచిక. చేతి మణి కట్టుకు రాఖీ కడతారు. మొదట నుదుట తిలకం దిద్దుతారు. స్వీట్లు తినిపించి తలపై అక్షింతలు చల్లి.. మా సోదరులను.. చల్లగా చూడాలని అంటూ ఆ దేవున్నీ ప్రార్థిస్తారు. ఈ సందర్భంగా బట్టలు, దుస్తులు ,డబ్బులు బహుమతులుగా ఇస్తుంటారు. అన్న అయితే చెల్లికి ...చెల్లి అయితే సోదరులకు ఆశీర్వాదాలు అందజేస్తారు ..అలాగే ఆశీర్వాదం కూడా తీసుకుంటారు .

రాఖీ కట్టేందుకు శుభసమయం

ఆగస్టు 9వ తేదీ శనివారం శ్రావణ పూర్ణిమ. ఆరోజు తెల్లవారు నుండి మధ్యాహ్నం వరకు రాఖీ కట్టేందుకు శుభ సమయం. ఈ సమయంలోనే రాఖీ కడితే అష్ట ఐశ్వర్యాలు... సుఖశాంతులు కలుగుతాయని పండితులు చెబుతున్నారు. లేని పక్షంలో పురాణాల ప్రకారం... శుభ సమయంలో ద్రౌపది తన అన్న కృష్ణుడికి రాఖీ కట్టింది, అందుకే ఆపదలో ఆ భగవానుడు ఆమెను రక్షించాడు. అదేవిధంగా సూర్పనఖ తన అన్న అయిన రావణుడికి అశుభ సమయంలో రాఖీ కట్టిందని ...ఫలితంగా రావణుడు తన సామ్రాజ్యాన్ని, ప్రతిష్టను కోల్పోయాడని కూడా పండితులు వివరిస్తున్నారు.

వీటిని గిఫ్ట్ లుగా ఇవ్వరాదు

సమాజంలో సెంటిమెంట్లు ఎక్కువ. రాఖీ కట్టిన సోదరీమణులకు పర్ఫ్యూమ్ లు, గాజు వస్తువులు, గడియారాలు, పదునైన వస్తువులు ,నలుపు రంగు బట్టలు లేదా దుస్తులు ఇవ్వరాదని పెద్దలు చెబుతున్నారు. అదే విధంగా డబ్బులు కూడా ఇవ్వటం సమంజసం కాదంటున్నారు. కాగా చాలామంది మాత్రం అమ్మా... నీకు నచ్చిన దుస్తులు, వస్తువులు కొనుక్కోమని డబ్బులు ఇవ్వడం లేదా... వారే అడగటం కూ డా మనకు తెలిసిందే.

పూర్ణిమ తిథి

పూర్ణిమ తిథి ఆగస్టు 8వ తేదీ తెల్లవారుజామున 02.12 గంటలకు ప్రారంభమై 9వ తేదీ మధ్యాహ్నం 1.24 గంటలకు ముగుస్తుందని పండితులు చెబుతున్నారు.

రాఖీ ఎన్ని రోజులు ధరించాలి

రక్షాబంధన్ నాడు ముందు దేవుడికి హారతి ఇచ్చి, ఆ తరవాత సోదరుడికి హారతి ఇచ్చి, సోదరుడి నుదుట కుంకుమ బొట్టు పెట్టాలి.అక్షింతలు శిరస్సు పై చల్లి ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఆపై స్వీటు తినిపించి సోదరుడికి రాఖీ కట్టాలి.21 రోజులు లేదా జన్మాష్టమి వరకు మణికట్టు నుండి రాఖీని తొలగించవద్దు అని చెబుతుంటారు.చాలా సార్లు కొంతమంది రాఖీ కట్టిన వెంటనే కానీ ,కొన్ని గంటల తరువాత గానీ,వారి మణికట్టు నుండి రాఖీని తొలగించడం మంచిది కాదంటారు.పండితులు, శాస్త్రాలు, నమ్మకాల ప్రకారం సోదరుడు కనీసం 21 రోజులు లేదా జన్మాష్టమి వరకు తన మణికట్టు నుండి రాఖీని తొలగించకూడదు. అయితే ఇవన్నీ కూడా వారి వారి ఆచారాలు, సంప్రదాయాలను బట్టి ఆధారపడి ఉంటాయి. మొత్తం మీద ఈ పండుగ అనుబంధాలను, ఆత్మీయతలను మరింత పెంచుతుంది. ఉత్తమ మానవ విలువలను సుసంపన్నం చేస్తుంది.

# ఆవులను గోశాలల్లో నిర్బంధించవద్దు

**పాడితోనే పంటలు..పంటపండాలంటే రైతుల దగ్గర ఆవు ఉండాలి**

**సీఎం, చీఫ్ సెక్రటరీ వినతిపత్రం**

**రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్**





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:జూలై 30**బీ ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మించాలంటే సేంద్రియ ఎరువులు ముఖ్యమని అందుకు గోవుల ఆవశ్యకత ఎంతైనా ఉందని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ పేర్కొన్నారు.వాటితోనే పంటలు పండించాలని, సేంద్రియ వ్యవసాయాన్ని మళ్లీ పునర్ధరించాలంటే ఆవులు రైతుల సంరక్షణలో ఉండాలన్నారు. ఆవులను గోశాలల్లో నిర్బంధించవద్దని, పాడితోనే పంటలు..పంటపండాలంటే రైతుల దగ్గర ఆవు ఉండాలన్నారు. ఈమేరకు గోశాలలో ఉన్న ఆవులు గోసపడుతున్నవి వాటికి సరైన ఆహారం లేక వాతావరణం లేక వ్యాయామం లేక బక్క చించిపోయి బాధపడుతున్నాయి కాబట్టి ఆ ఆవులను రైతులకు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు పశువర్ధన శాఖ మంత్రి గారికి వ్యవసాయ మంత్రి గారికి డిప్యూటీ సీఎం. అలాగే చీఫ్ సెక్రటరీ , పశువర్ధన శాఖ సెక్రెటరి మరియు పశువర్ధన శాఖ డైరెక్టర్లకు , పోలీస్ డిజిపి లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు వందల ఇరవై 220 ప్రైవేట్ గోశాలలు ఉన్నవి వాటిలో దాదాపు ఒక లక్ష ఇరవై వేల ఆవులు ఉన్నట్టు మా సర్వేలో తేలిందని, ఇట్టి ఆవులలో 80% ఆవులను రైతులకు వ్యవసాయ నిమిత్తం ఇవ్వాలని ప్రభుత్వానికి పాలకులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన వివరించారు.గోశాలను కూడా పూర్తిగా వ్యాపార ధోరణిలో పనిచేస్తున్నాయని, ఆవులు చాలా ఇబ్బంది పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. కాబట్టి ఆవు ఒక స్వేచ్ఛ జీవి పవిత్రమైన ప్రాణి వాటిని బంధించే అధికారం ఎవరికి లేదని, ఆవు పకృతిలో ప్రజల మధ్యలో ఉండాలి ఇలా ఉండటం ద్వారా ఎన్నో లాభాలు ఉంటాయని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు.

# పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం),** పేద విద్యార్థిని చదువు కోసం అవసరమైన ఫీజు చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపేట నాగరాజు - రమా దంపతుల కుమార్తె దక్షిత, మధ్యప్రదేశ్లోని కట్నిలో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది. ఏడవ తరగతి కోసం రెండు లక్షల 50 వేల రూపాయలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబమని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సాయం చేయాల్సిందిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ను విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం ఒక లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛాంబర్ లో విద్యార్థికి అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాజన్న సన్నిధిలో మానుకోట ఎమ్మెల్యే దంపతులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ సంప్రదాయ ప్రకారం అర్చకులు స్వస్తి వచన పూర్వకంగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం కళ్యాణమండపం లో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ శేష వస్త్రం కప్పి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే ను ఆలయ ఈవో రాధాబాయి మర్యాదపూర్వకంగా కలిశారు.

రాజన్న ఆలయంలో పవిత్రమైన కోడె మొక్కును ఎమ్మెల్యే సమర్పించారు. వీరి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్, ఫోటో కాల్ విభాగం సీనియర్ అసిస్టెంట్ మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి మరి ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో వెంటనే గ్యాస్ స్టవ్ లు ఏర్పాటు చేసుకోవాలి.

**పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.**

**ముస్తాబాద్ మండల కేంద్రంలో, ఉన్నత, ప్రైమరీ పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**









**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ముస్తాబాద్, ( ప్రజాబలం ),** ప్రభుత్వ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, మధ్యాహ్న భోజనం వండే వంట గదులు, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు. ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థుల హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ తీసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా ఆన్ అకాడమీ క్లాసులు ప్రారంభించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బెంచ్ లను ఇతర పాఠశాలలకు, నిరుపయోగంగా ఉంచిన కుట్టు మిషన్లను కలెక్టరేట్ కు తరలించాలని ఆదేశించారు.

పాఠశాల ఆవరణంలో గల ప్లే గ్రౌండ్ కు సిమెంట్ ఫ్లోరింగ్ చేయించాలని, విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ రూమ్ లో బెంచీలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదన సమర్పిస్తే అవసరమైన నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు. పాఠశాల డ్రైనేజీ పైప్ లైన్ మరమత్తు చేయించాలని పేర్కొన్నారు.

ప్రైమరీ పాఠశాలలో అంగన్వాడి సెంటర్లలో గోడలకు వైట్ వాచ్ వేయాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శిని, అదేవిధంగా అంగన్వాడి సెంటర్లో లైటింగ్ సరిగ్గా లేనందున వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.

పాఠశాల ఆవరణలో గడ్డి మొక్కలు, పిచ్చి మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బంది తో శుభ్రం చేయాలని, అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకంలో భోజనం కట్టెలపై వండకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశామని, కావున వెంటనే గ్యాస్ స్టవ్ లను ఏర్పాటు చేసుకొని బిల్లులు కలెక్టర్కు సమర్పించాలని హెడ్మాస్టర్ కు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ప్రజారోగ్యమే లక్ష్యంగా... కదిలిన జీహెచ్ఎంసీ యంత్రాంగం

గ్రేటర్ హైదరాబాద్ ముమ్మరంగా
వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం
ప్రత్యేక డ్రైవ్ కు ప్రజల నుంచి విశేష స్పందన
ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్
మాన్సూన్ డ్రైవ్ ప్రభావవంతంగా అమలుకు సూచనలు










**గోషామహల్‌ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, జులై 30, 2025:వర్షాకాలం నేపథ్యంలో నగర ప్రజారోగ్యమే లక్ష్యంగా...కదిలిన జీహెచ్ఎంసీ యంత్రాంగం కదిలింది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో జూలై 29 నుండి ప్రారంభమైన వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది. ఇప్పటికే 30 వార్డులలో పూర్తి కాగా ఆగస్ట్ 8 నాటికి మొత్తం 150 వార్డులలో వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ప్రభావంతంగా అమలు చేసి నగరాన్ని "ఆరోగ్య, పరిశుభ్ర హైదరాబాద్ " గా తీర్చిదిద్దే లక్ష్యంతో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత ల మార్గదర్శనంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ నేతృత్వంలో ముందుకు సాగుతుంది.

" పరిశుభ్ర హైదరాబాద్" లక్ష్యంగా...లి
కమిషనర్ నుండి కార్మికుడి వరకూ

" పరిశుభ్ర హైదరాబాద్" లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో శ్రమిస్తున్నారు.

ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఘన వ్యర్థాలు , నిర్మాణ %డ% కూల్చివేత వ్యర్థాలు, పచ్చి వ్యర్థాలు, ఇంజనీరింగ్, అర్బన్ బయో డైవర్సిటీ విభాగాల పనుల కారణంగా ఏర్పడిన మిగులు వ్యర్థాలు, వర్షాల వల్ల ఏర్పడిన సిల్ట్ డిపాజిట్‌లను పారిశుద్ధ్య కార్మికులు తొలగిస్తున్నారు. ప్రతిరోజూ నిత్య సానిటేషన్ కార్యక్రమాల తరువాత

రోజూ ఉదయం 5:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ పరిశుభ్రతా చర్యలు చేపడుతున్నారు.

అధికారులు, కార్మికులు హై అలెర్ట్

కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ అమలుపై శ్రద్ధ పెట్టడంతో పాటు ప్రతి రోజూ ఉదయం ఆకస్మిక తనిఖీ లు చేపడుతున్నారు. ఎల్ బి నగర్, చార్మినార్, కూకట్ పల్లి, ఖైరతాబాద్ జోన్ లలో ఇప్పటి వరకూ ఈ డ్రైవ్ అమలును పరిశీలించడం , క్షేత్ర కార్యకలాపాల పై ఆరా తీస్తుండడంతో జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ఆరోగ్య శాఖాధికారులు, %ాఔవీ% ఇంజనీర్లు, సర్కిల్ మేనేజర్లు, ఎంటమాలజిస్టులు ఈ డ్రైవ్‌ను క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు.

దోమలు పుట్టకుండా, కుట్టకుండా..

దోమలు పుట్టకుండా, కుట్టకుండా.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవ్ లో భాగంగా అధికారులు ఇంటి ఇంటికి వెళ్లి
ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను నగర ప్రజలకు పంపిణీ చేస్తూ వారు డెంగ్యూ,మలేరియా వంటి కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా చైతన్యం చేస్తున్నారు.

ఆరోగ్య హైదరాబాద్ కు పిలుపు

ఆరోగ్య హైదరాబాద్ కు ప్రజా సహకార అవసర ప్రాధాన్యతను అధికారులు నగర పౌరులకు తెలియజేస్తున్నారు. ప్రజలందరూ పరిశుభ్రత బృందాలకు సహకరించాలని, పబ్లిక్ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయవద్దని కోరుతున్నారు

పరిశుభ్రమైన వాతావరణం వ్యాధులను వ్యాప్తిని అరికట్టేందుకు, ప్రజారోగ్యానికి ఎంతో మేలు చేస్తుందనీ ప్రజలకు తెలియజేస్తున్నారు.

ఈ రోజు జీహెచ్ఎంసీ మా హిమాయత్ నగర్ విట్టల్ వాడి కాలనీలో వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్ లు డ్రైవ్ లో స్వయంగా పాల్గొని ప్రజా భాగస్వామ్యం తో చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.

చెత్త, చెదారం, వరదల వల్ల పోగైన సిల్ట్ ను తొలగించారు.

వర్షాలతో అస్తవ్యస్తమైన పారిశుధ్యం డ్రైవ్ తో మెరుగుపడింది.

**మండపల్లి కళ,విట్టల్ వాడి**

మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా మా కాలనీలో అధికారులు ఆరోగ్య అవగాహన, చైతన్యం ర్యాలీ నిర్వహించారు. మమ్మల్ని కూడా భాగస్వామ్యం చేశారు. దోమలు వృద్ధి చెందకుండా, కుట్టకుండా , డెంగ్యూ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లు ఇంటింటికి వెళ్లి వివరించారు.
కరపత్రాలు పంపిణీ చేశారు.

**అంబికా జైస్వాల్ , విట్టల్ వాడి**

కమిషనర్ ఆదేశాల మేరకు గోషా మహల్ సర్కిల్ లో వర్షాకాల ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం. వర్షాల వల్ల ఎక్కడైనా చెత్త పోగైన, వ్యర్థాలు పేరుకుపోయిన, సిల్ట్ నిల్వ ఉన్న క్షేత్ర స్థాయిలో గుర్తించి తొలగిస్తున్నాం. కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా ప్రజలను చైతన్యం చేస్తున్నాం. ఆరోగ్య హైదరాబాద్ లక్ష్యంగా పని చేస్తున్నాం.

**ఉమా ప్రకాష్, డిప్యూటీ కమిషనర్, గోషా మహల్ సర్కిల్**

## వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### కూకట్‌పల్లి, ఖైరతాబాద్ జోన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలును క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్ ఆర్.వి. కర్ణన్



హైదరాబాద్, జూలై 30, 2025:గ్రేటర్ హైదరాబాదును ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దేందుకు వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ క్షేత్ర అధికారులు, పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.

వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణ కోసం జీహెచ్ఎంసీ చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమ అమలును జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ బుధవారం ఉదయం కూకట్‌పల్లి, ఖైరతాబాద్ జోన్లలో జోనల్ కమిషనర్లు అపూర్వ్ చౌహాన్, అనురాగ్ జయంతి లతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు.

మొదట ఆకస్మిక తనిఖీ లో భాగంగా కమిషనర్ కూకట్ పల్లి జోన్ లో ప్రధానంగా
మునిసిపల్ వ్యర్థాల సకాలంలో తొలగింపు, దోమల నివారణ స్ప్రేలు (ఫాగింగ్, యాంటీ లార్వా), పార్కులు, కాలనీలు, నీరు నిలిచే ప్రదేశాల్లో పరిశుభ్రత చర్యలు, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు.

అనంతరం ఖైరతాబాద్ సర్కిల్‌లో అమీర్‌పేట్, పంజాగుట్ట, బేగంపేట్ ప్రాంతాలను జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి కమిషనర్ వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించారు.

గ్రేటర్ హైదరాబాద్ ఆరోగ్య పరిరక్షణకు
ఈ నెల 29 నుంచి ప్రారంభమైన
వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ఆగస్ట్ 8 వరకూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనీ 150 వార్డులలో చేపడుతున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణ , సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, తమ ఇంటి చుట్టూ నీరు నిలవకుండా చూస్తూ, పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## పార్క్ ను కాపాడిన హైడ్రా

హైదరాబాద్, జూలై 30,తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రా వ్యవస్థకు విశేష స్పందన లభిస్తోంది. హైదరాబాద్ మూసాపేటలో ఆక్రమణకు గురైన 2 వేల గజాల పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. యాసిన్ అనే వ్యక్తి టెంట్ సామాన్ల దుకాణం పేరుతో పార్కు స్థలాన్ని ఆక్రమించి వ్యాపారం చేస్తుండగా, ఫిర్యాదుల మేరకు హైడ్రా స్పందించి ఆక్రమణలను తొలగించింది. స్థానికులు పార్కును అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.తెలంగాణలో రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన హైడ్రా పని తీరుపై ఎక్కడ చూసినా ప్రశంసల వర్షం కురుస్తోంది. హైడ్రా వచ్చిన తర్వత.. తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు.. ఆక్రమణలకు పాల్పడుతున్న వారు భయంతో ఒణికిపోతున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడం ఆలస్యం.. వెంటనే రంగంలోకి దిగి.. ఫిర్యాదు అందిన ప్రాంతానికి వెళ్లి పరిశీలిస్తోంది. అక్రమాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయితే చాలు.. వెంటనే వారి భరతం పడుతోంది. ప్రభుత్వ స్థలాలు, ఆస్తులన పరిరక్షణతో పాటుగా నగరంలోని చెరువుల పరిరక్షణ బాధ్యత కూడా హైడ్రా మీదనే ఉంది. ఈక్రమంలో తాజాగా హైడ్రా మూసాపేటలో 2 వేల గజాల పార్కు స్థలాన్ని అక్రమార్కుల చెర నుంచి కాపాడి.. అందరి ప్రశంసలు పొందుతుంది. ఆ వివరాలు..అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝులిపిస్తోన్న హైడ్రా.. తాజాగా మంగళవారం నాడు.. హైదరాబాద్‌లోని మూసాపేట, ఆంజనేయనగర్‌లో ఉన్న ఆక్రమణలు తొలగించింది. యాసిన్ అనే వ్యక్తి పార్కు స్థలంపై కన్ను వేసి దాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేయసాగాడు. ఈక్రమంలో యాసిన్ రోడ్డుకు ఒకవైపు టెంట్ సామాన్ల దుకాణం నిర్వహించసాగాడు. ఇక దుకాణానికి ఎదురుగా ఉన్న 2 వేల గజాల పార్కు స్థలంలో టెంట్ సామాన్లు, సౌండ్ సిస్టమ్ మెటీరియల్, జనరేటర్ల రిపేరింగ్ తదితర వ్యాపార కార్యక్రమాలకు వినియోగించేవాడు. దీని గురించి గతంలో జీహెచ్ఎంసీ, పోలీసులకు ఫిర్యాదు చేసిన లాభం లేకపోయింది.ఈక్రమంలో హైడ్రా వ్యవస్థ ఏర్పాటు అయిన తర్వాత.. పార్కు స్థలం ఆక్రమణ గురించి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా బృందం.. ఘటనా స్థలాన్ని పరిశీలించించింది. హుడా లేఔట్ ప్రకారం రెండు వేల గజాలను పార్కు కోసం కేటాయించిన స్థలంగా హైడ్రా అధికారులు నిర్ధారించారు. కబ్జా చేసి నిర్మించిన టెంట్ హౌజ్‌ను హైడ్రా అధికారులు మంగళవారం నాడు కూల్చి వేశారు.గతంలో ఈ పార్కు అభివృద్ధికి రూ.50 లక్షలు విడుదల చేసింది జీహెచ్ఎంసీ. ఈ మొత్తంతో పార్కు చుట్టూ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన వారిని కబ్జాదారులు అడ్డుకున్నారు. ఈక్రమంలో స్థానికులు ఇటీవల పార్కు కబ్జా గురించి హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

## జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ముమ్మరంగా రోడ్ సేఫ్టీ పనులు




హైదరాబాద్, జూలై 30: వర్షాకాలం నేపథ్యంలో నగరంలో ఏర్పడుతున్న రోడ్డుపై గుంతలు (పాట్ హోల్స్), క్యాచ్ పిట్స్, రోడ్ కటింగ్ మరమ్మత్తులపై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించింది. వర్షాల వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాలను నివారించేందుకు ఈ పనులను వేగంగా, సమర్థవంతంగా కొనసాగిస్తోంది.

ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఇప్పటి వరకు నగరంలో 10,110 పాట్ హోల్స్ గుర్తించగా, వాటిలో 6,380 పాట్ హోల్స్ మరమ్మత్తులు పూర్తయ్యాయి.

గత రోజుతో పోలిస్తే, నిన్నటికి పూర్తైన 5,893 పాట్ హోల్స్‌కు తోడు, నేడు 497 పాట్ హోల్స్ మరమ్మతు చేయడం జరిగింది.

అదే విధంగా, 296 క్యాచ్ పిట్స్ మరమ్మతు చేయడం జరిగింది. 92 క్యాచ్ పిట్ కవర్స్ను రీప్లేస్ చేశారు. 3 సెంట్రల్ మీడియన్ పనులు పూర్తి చేశారు. వర్షాకాలంలో ఈ పునరుద్ధరణ పనులు నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగమని, జీహెచ్ఎంసీ విభాగాల మధ్య సమన్వయంతో వేగవంతంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు.

# మహిళా శ్రేయస్సుకు పెద్దపీట జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 30 :** ప్రభుత్వం మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో మహిళల ప్రాతినిథ్యాన్ని ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్తో కలిసి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని,ప్రభుత్వం మహిళా సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులను భాగస్వామ్యులను చేసి వచ్చిన నిధులలో 3 శాతం కమీషన్ ఇవ్వడం జరుగుతుందని,దాదాపు 40 లక్షల రూపాయలు వస్తాయని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా చెన్నూర్కు డ్రోన్ స్ప్రేయర్ అందించి జిల్లా వ్యాప్తంగా ప్రణాళిక బద్ధంగా అవసరం ఉన్న రైతులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మునగ సాగుపై ఆసక్తి ఉన్న మహిళలు తమ స్వంత భూమిలో పత్తితో పాటు అంతర పంటగా సాగు చేసుకోవచ్చని,తద్వారా ఎకరానికి 1 లక్ష రూపాయల వరకు అదనపు ఆదాయం సమకూరుతుందని, అందుకు అవసరమైన విత్తనాలను ఉపాధిహామీ పథకం నర్సరీలో మొక్కలుగా పెంచాలని తెలిపారు.జిల్లాలో మరో 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని,మహిళా సంఘాల ద్వారా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మొబైల్ ఫిష్ కార్యక్రమాన్ని హాజీపూర్ మండలంలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని,భీమారం, బెల్లంపల్లి మండలాలకు 2 మంజూరు చేయడం జరిగిందని,ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్వహించేందుకు మందమర్రి మండలానికి మంజూరు చేయడం జరిగిందని,అనువైన స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,లీటర్కు 2.5 రూపాయల వరకు కమీషన్ వస్తుందని తెలిపారు.బడి బయట పిల్లలు,మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం, 10వ తరగతి,ఇంటర్ అనుత్తీర్ణులైన వారికి ఓపెన్ 10వ తరగతి,ఇంటర్లలో పరీక్షలకు హాజరయ్యేలా అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, రాజీవ్ యువ వికాసం పథకంలో వాహనం తీసుకొని ఆసక్తి గల మహిళలు డ్రైవింగ్ శిక్షణ పొందాలని, మంచిర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన గల జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి బజార్ మార్చి మహిళలు తయారు చేసే అన్ని రకాల ఉత్పత్తులు బ్రాండింగ్ విక్రయించాలని తెలిపారు.మహిళలు వ్యక్తిగతంగా చేసే పెద్ద వ్యాపారాలపై వచ్చే ఆదాయం నుండి కొంత శాతం జిల్లా/మండల సమాఖ్యకు అందించాలని, ఆ కమీషనన్ను ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు, సామాజిక కార్యక్రమాలకు వినియోగించాలని తెలిపారు.దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, మరొక ప్లాంట్కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహిస్తుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి వృద్ధుని మృతి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 30** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ ఇటిక్యాల చెందిన గారిగే రాజలింగుఏ కొత్త రాజలింగు అనే 76 సంవత్సరాల వృద్ధుడు ప్రమాదవశాత్తు ఇంటి సమీపంలోని బావిలో పది మృతి చెందాడు.మృతునికి వయస్సు పైబడడంతో మతిస్థిమితం సరిగ్గాలేదు. అంతే కాకుండా గత 4నెలల నుండి మూర్ఛ వ్యాధితో అవస్థాపడగా ఆసుపత్రుల్లో చూపించి మందులు వాడిన నయం కావడంలేదు. ఈనెల 29న మధ్యాహ్నం ఇంటినుండి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు వెతికిన ఆచూకీ దొరకలేదు. ఈరోజు ఉదయం బావిలో శవం కనిపించగా కుటింబీకులు గుర్తించి బావిదగ్గరకు వెళ్లగా ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయినట్లు మృతుని కూతురు పద్మ పిర్యాదు మేరకు లక్షెట్టిపేట ఎస్సై జి సురేష్ కేసు దర్యాప్తు చేయడం జరుగుతుంది.

# రాజన్న నిత్య అన్నదానమునకు లక్ష విరాళం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిత్య అన్నదాన సత్రం నకు హనుమకొండ వాస్తవ్యులైన పావని-ప్రతాప్ దంపతులు నిత్య అన్నదానం ట్రస్ట్ కు 1,00,000 విరాళంగా రాజన్న ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రావణ్ కుమార్, డొనేషన్ కౌంటర్ క్లర్క్ రుద్ర సమీరకు అందజేశారు.


అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు కార్యానిర్వహణ అధికారి ధన్యవాదాలు తెలియజేశారు.

# వేములవాడలో ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ కాలానికి చెందిన పట్టణ కార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బొడిగె ( ఉంగరాల) శేఖర్(60) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులతోనే తిప్పాపూర్ లోని పిల్లిగుండ్ల మైసమ్మ ఆలయ సమీపంలో ఓ చెట్టుకు ఉరివేసుకున్నట్లు సమాచారం. మృతుడికి సంతానం లేదు, భార్యతో కలిసి వేములవాడలో నివాసం ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# గొర్రెల స్కాం కేసులో ఈడీ దూకుడు.. హైదరాబాద్‌లో 10 చోట్ల సోదాలు



హైదరాబాద్: గొర్రెల స్కాం కేసు విచారణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడుగా ముందుకెళ్తోంది. హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది.

గొర్రెల కుంభకోణం కేసులో ఈడీ విచారణను వేగవంతం చేసింది. ఈ స్కాం విలువ సుమారు రూ.700 కోట్ల వరకూ ఉంటుందని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు.

2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం ఈ ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.

గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి..

# గురుకుల పాఠశాల సందర్శించిన కలెక్టర్... విద్య, ఆహారం, వసతులపై సమీక్ష



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 30:** కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజానాన్ని పెంపొందించుకొనుటకు విద్యార్థులకు తగిన మౌళిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ప్రిన్స్ పల్ ను ఆదేశించారు.

కీసరలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ యూనిఫామ్స్ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ పుస్తకాలను అందించారా లేదా అని ఆరా తీసారు, అలాగే హాస్టల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, అదేవిధంగా మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ పిప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న విద్య బోధన పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఎంత మంది విద్యార్దలు చదువుకున్నారు. ఇంటర్, 10వ తరగతిలో గత సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కళాశాల సిబ్బందిని ఆదేశించారు.





సమస్యలు ఎమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ప్రశ్నించగా, పరిసర ప్రాంతాల్లో లైట్స్ లేవని, తద్వారా విద్యార్దులకు ఇబ్బందిగా ఉందని తెలుపగా, లైట్లను తక్షణమే ఏర్పాటు చేయాలని , అలాగే, పరిసర ప్రాంతాల్లో చెత్తచెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.

విద్యార్దులకు మారుతున్న టెక్నాలాజీని అవగాహణ కల్పిస్తూ నైపుణ్య సామార్థ్యాన్ని పెంపొందించాలని సంబందిత భోదన సిబ్బందికి సూచించారు. తదనుగుణంగా కంప్యూటర్లను సమకూర్చుకోవాలని ఆయన తెలిపారు.

అనంతరం తరగతి గదులను అయన పరిశీలిస్తూ, 10వ, తరగతి విద్యార్దులతో ముచ్చటిస్తూ గణిత శాస్త్రాన్ని భోదిస్తూ, విద్యార్దుల యొక్క పరిజానాన్ని పరిశీలించడానికి విద్యార్దలతోనే బ్లాక్ బోర్డు పై లెక్కలు యొక్క సమాదానాలను చేయించారు. వారితో మాట్లాడుతూ అన్ని సబెక్టులలో పట్టు సాధింస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చనని విద్యార్దులకు కలెక్టర్ సూచించారు.

తదుపరి వంటగదిని సందర్శించి నాణ్యతతో కూడిన పరిశుభ్రంగా ఆహార పదార్ధలను తయారు చేయాలని వంట చేసి వాళ్ళకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్ధులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. భోజనం రుచికరంగా ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ఆహార పదార్దలను విద్యార్దులు సక్రమంగా తినేవిధంగా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు

ఫెర్టిలైజర్ షాపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ...

అనంతరం కీసర లోని ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్బంగా ఫెర్టిలైజర్ షాపును ఆయన పరిశీలిస్తూ, స్టాక్ రిజిష్టర్‌ను ప్రకారము ఎంత ఓకే కదా ఎరువులు, క్రిమిసహాకార మందులు కంపెనీల వారిగా ఎంత నిల్వ ఉన్నదని కలెక్టర్ పరిశీలించారు.అదే విధంగా ఎరువులు ఎక్కడ నుండి సరఫరా అవుతాయని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్బంగా వ్యవసాయ అధికారులు, షాపు సిబ్బందితో మాట్లాడుతూ యూరియానే రైతులు అధిక మొత్తంలో వినియోగిస్తున్నందున, ఇతర ఎరువుల పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన లేనందున దానికి అనుగుణంగా రైతులందరికి ఎరువులు, పురుగుమందులు వినియోగించడం పై రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే నకిలీ మందులు, ఎరువులు విక్రయించకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకటరెడ్డి, జిల్లా పాఠశాలల కన్వీనర్ జి. రజినీకాంత్, ప్రిన్సిపల్ టి. మహాలక్ష్మీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రకళ, వ్యవసాయ శాఖ అధికారి మాధవి, తదితరలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30** : ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సతీష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో స్థానిక ప్రజలకు మరింత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అధికారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్.ఐ.శ్వేతతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత,తరగతి గదులు, హాజరు పట్టిక,పరిసరాలను పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని,శుద్ధమైన త్రాగునీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రత,ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించాలని,పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని,విద్యార్థులకు మంజూరైన స్పోర్ట్స్ కిట్లను అందించి క్రీడారంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని,సమయం పాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు.మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణాన్ని సందర్శించి స్టాకు నిల్వలు, ధరల పట్టిక, రశీదు పుస్తకాలను పరిశీలించారు. రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రశీదు జారీ చేయాలని,దుకాణం ఎదుట ధరల పట్టిక,స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. నకిలీ,నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డి.సి.ఎం.ఎస్.రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.మండలంలోని బూరుగుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్యం,త్రాగునీటి సరఫరా అంశాలను పరిశీలించారు. వర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు.ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ది పొందిన లబ్దిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని,నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు.అనంతరం,జిల్లా వ్యవసాయ అధికారి భుక్య ఛత్రు,తహసిల్దార్ సదానందంతో కలిసి మండలంలోని దాంపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిసరాలు,ఆహార నాణ్యత,రిజిస్టర్లను పరిశీలించారు.గర్భిణులు, బాలింతలు,పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చర్యలు తీసుకుంటుందని, పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమయానుసారంగా పిల్లల ఎత్తు,బరువు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన మందులు, పోషకాహారం అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గర్భిణులకు గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వైద్య పరీక్షలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించేందుకు స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం.

### జిల్లా సైబర్ సెల్ ( డి 4 సి ) వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.





**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ సెల్ వారి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఓటీపీ ఫ్రాడ్, ఏపీకే ఫైల్ ఫ్రాడ్ సైబర్ దాడుల నుండి తల్లిదండ్రులు తమను తాము ఎలా రక్షించుకోవాలి. సైబర్ మోసగాళ్ల నుండి విద్యార్థులు ఎలా సురక్షితంగా ఉండగలరు. సోషల్ మీడియా ప్లాట్ఫాములను సరిగా నిర్వహించడం మరియు సురక్షితంగా ఉపయోగించడం, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలపై సైబర్ నేరాల ప్రభావం, షాపింగ్ అప్లికేషన్లను ఉపయోగిస్తున్నప్పుడు ప్రమాదాలు మరియు జాగ్రత్తలు, ఏపీకె ఫైళ్లను డౌన్లోడ్ చేయడం మరియు ఇన్స్టాల్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు, సైబర్ మోసానికి గురి అయితే డయల్ 1930 కి వెంటనే నేరం గురించి తెలియజేసి ఫిర్యాదు నమోదు చేయడం లాంటి విషయాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ సెల్ నుండి రాజు, శ్రీకాంత్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సైబర్ సెల్ వారియర్ రాజశేఖర్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా డాక్టర్. సినారే 94 వ జయంతి వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), తేదీ:29-07-2025** మంగళవారం రోజున వేములవాడ రొట్టె కళానికేతన్ సేవా సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు ఘనంగా డాక్టర్ సి.నారాయణరెడ్డి 94 వ జయంతి వేడుకలను కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎలా పోశెట్టి కేక్ కట్ చేసి మిఠాయిలను కళాకారులకు అందజేశారు. ముందుగా జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, పద్మ విభూషణ్, డాక్టర్ సి.నారాయణరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించనైనది. డాక్టర్ సినారె రాసిన సినీ గీతాలను, పాటలను కళాకారులు ఆలపించారు. అనంతరం ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ జ్ఞానపీఠ పురస్కార గ్రహీత మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సి.నారాయణరెడ్డి 94 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన, కలలకు నిలయమైన వేములవాడ పట్టణమునందు డాక్టర్ సినారె ఎంపీ నిధులతో నిర్మించబడిన, డాక్టర్ సినారె కళ భవన్ ఇప్పుడు శిథిలావస్థ లో ఉన్నందున గత కొన్ని సంవత్సరాలుగా అట్టికలాభవన్లో ఎలాంటి సంస్కృతిక కార్యక్రమాలు జరగడంలేదని అన్నారు. డాక్టర్ సినారె ఆలోచన విధానం ఈ కళామందిరంలో నిత్యం, నృత్యాలు, ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగాలని చెప్పారని ఆయన గుర్తు చేశారు. కళాకారులకు కళాబంధువైన వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సినారె కళామందిరంలో పునర్నిర్మాణం కొరకు ప్రత్యేక కృషి చేయాలని కళాకారుల పక్షాన విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్, కళాకారులు కనపర్తి హనుమాన్లు, బుర్రి శంకరయ్య, మిద్దె వినీత్, దొంగరి లక్ష్మీ రాజం, పుల్కం లచ్చయ్య, కాసారం లక్ష్మణ్, మామిళ్ళ సత్తయ్య, ఎర్ర రవిరాజు, డి. లక్ష్మణ్ తదితర కళాకారు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులకు మోడీ కానుక, బండి సంజయ్ సహాయంతో సైకిళ్ల పంపిణీ.

### బద్దెనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 86 మంది విద్యార్థులకు కానుకలు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి,( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ పేరుతో బుధవారం రోజున సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ స్ఫూర్తితో, సి ఎస్ ఆర్ నిధులతో బిజెపి ప్రభుత్వం చేపట్టింది.

ఈ సందర్భంగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బండి సంజయ్ బహుమతిగా ఈ సైకిల్ ఇవ్వడం ఎంతో గర్వకారణం అని అన్నారు. బద్దెనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం 86 మంది విద్యార్థులకు ఇట్టి సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు, కేంద్ర ప్రభుత్వ బిజెపి నాయకత్వానికి, తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ గిఫ్ట్ తమపై మరింత బాధ్యతను మోపిందిగా భావిస్తున్నామని, చదువులో ఇంకా బాగా చదివి దేశానికి సేవ చేయాలనే సంకల్పం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు కాసుగంటి రాజు రావు, బిజెపి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూకంటి అఖిల్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఆసాని రామలింగారెడ్డి. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఈటుకాల రాజు వినయ్, సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్, సిరిసిల్ల వంశీ, నరేష్, సందీప్, పొన్నాల శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో హరిహర వీరమల్లు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించిన బిజెపి నేతలు.

### సనాతన ధర్మాన్ని కాపాడడంలో పట్టణ బిజెపి పార్టీ మరో ముందడుగు.

### పవన్ కళ్యాణ్ సినిమా చూడడానికి భారీగా తరలివచ్చిన అభిమానులు.









**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన చిత్రం, ఇటీవల విడుదలైన హరిహర వీరమల్లు సినిమాను చూసేందుకు వేములవాడ పట్టణంలోని శివరామకృష్ణ టాకీస్ కు భారీ స్థాయిలో పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రేక్షకులు, క్యూ కట్టారు. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడడంలో భాగంగా వేములవాడ పట్టణ బీజేపీ పార్టీ యువ నేత బచ్చు వంశీకృష్ణ ఆర్థిక సహకారంతో, వేములవాడ పట్టణ బిజెపి శ్రేణులు బుధవారం సినిమాను ఉచితంగా నాలుగు షోలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరై కేక్ కట్ చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, కటకం శ్రీనివాస్, గోపు బాలరాజు, బండ మల్లేశం యాదవ్, బిల్లా కృష్ణ హరి, మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు మారం ప్రవీణ్ కుమార్, అరుణ్ తేజ చారి, మెగా ఫ్యాన్స్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి లో బీసీల గురించి చర్చ జరుగుతోంది....దీనికి కారకుడు రాహుల్ గాంధీ

## గాంధీ భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** రాహుల్ గాంధీ ఆకాంక్ష మేరకు తెలంగాణలో కుల గణన సమర్థవంతంగా చేశాం 42% రిజర్వేషన్లు అమలుకు లీగల్ పరిశీలనతో 9వ షెడ్యూల్ సవరణ చేసేలా చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నాం

బిల్లు పంపించి 4నెలలు అయినప్పటికీ కేంద్రం కాలయాపన చేస్తూ పబ్బాం గడుపుతోంది

హైకోర్టు డెడ్ లైన్ నేపథ్యంలో ఆర్డినెన్సు తెస్తే దానికి గవర్నర్ న్యాయ పరిశీలన పేరుతో ఆలస్యం మరోవైపు కేంద్రం ద్వంద్వ వైఖరి బయటపడుతుంది

రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ సవరణ చేసేలా చట్టబద్ధత కల్పించకుండా ఉండటం బీజేపీ వైఖరి బయటపడుతోంది

ముస్లింలను తీసివేయాలనడం కరెక్ట్ కాదు

వెనుకబడిన వర్గాల వారికి మాత్రమే రిజర్వేషన్లు కల్పించాలని భావిస్తున్నాం.... ఎలాంటి మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వట్లేదు

సామాజిక వెనుకబాటుతనంలో హిందువులు, ముస్లింలు ఉన్నారు

10% వెనుకబడి ముస్లింలను బీసీల్లో చేర్చాం

42% రిజర్వేషన్లలో ఎలాంటి కేటగిరీ లేదు

గ్రామాల్లో ముస్లిం జనాభా 1% కూడా లేదు

పట్టణాల్లో ఎక్కువ మెజార్టీ సామాజిక వర్గం ఉన్నవారే గెలిచే అవకాశం ఉంటుంది

విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 29% రిజర్వేషన్లు అమలు జరుగుతోంది

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 24% రిజర్వేషన్లు అమలు అయ్యాయి

సామాజిక వెనుకబాటుతనానికి గురైవుతున్న ముస్లింలకు గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ లలో రిజర్వేషన్లు అమలు జరుగుతోంది

బీజేపీ తమ బాధ్యత మరిచిపోయి విమర్శలు చేస్తున్నారురాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చకుండా బీజేపీ కాలయాపన చేస్తుంది

స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం కావడానికి బీజేపీనే కారణం

బలహీన వర్గాలకు ప్రత్యేకంగా 42% రిజర్వేషన్లకై కాంగ్రెస్ కంకణం కట్టుకుంది

రాహుల్ గాంధీ ఆకాంక్ష, డిమాండ్ మేరకు కేంద్ర ప్రభుత్వం ఒక మెట్టు దిగి వచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి పూనుకోవడం మంచి పరిణామం

EWS రిజర్వేషన్లు తెచ్చింది బీజేపీనే కదా

బీఆర్ఎస్ కు బీసీ రిజర్వేషన్ల మీద ఇప్పటికైనా జ్ఞానోదయం కలిగినందుకు మంచి పరిణామం

BRS సభ పెట్టుకుంటే మాకేమీ సంబంధం

# డెవలప్మెంట్ విజన్ ఉన్న లీడర్ ఎమ్మెల్యే రోహిత్ రావ్

### విజయ డైరీ డిడి కార్యాలయం తరలిపోలేదు
### బిఆర్ఎస్ హయాంలో ఎన్ని ఆఫీసులు తరలిపోయాయో చెప్పండి
### స్థానిక ఎన్నికల్లో గెలుపు మాదే
### ప్రజల దృష్టి మళ్ళించేందుకు బిఆర్ఎస్ కుట్ర
### మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్



**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ డెవలప్మెంట్ విజన్ ఉన్న లీడర్ అని,

విజయ డైరీ డిడి కార్యాలయం తరలిపోయిందని బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ లు తెలిపారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.ప్రజల దృష్టి మళ్ళించేందుకు బిఆర్ఎస్ నేతలు కుట్ర చేస్తున్నారని, వారి కుట్రలను పటా పంచలు చేసే రోజులు ముందున్నాయన్నారు.రూ 55కోట్ల తో త్వరలో మెదక్ పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వారు తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో ఎన్ని కార్యాలయాలు సిద్ధిపేట కు సంగారెడ్డి కి తరలిపోయాయో బిఆర్ఎస్ శ్రేణులు చెప్పాలని డిమాండ్ చేశారు. మెదక్ నుంచి తరలిపోయిన కార్యాలయాలను మెదక్ కు తీసుకువచ్చేలా ఎమ్మెల్యే రోహిత్ రావ్ కృషి చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు.అబద్దాలు మానుకొని మెదక్ అభివృద్ధి పై సలహాలు ఇస్తే గౌరవిస్తామని, ఏది పడితే అది మాట్లాడితే సహించబోమని వారు హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందెందుకు బిఆర్ఎస్ నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.ఈ సమావేశం లో మెదక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యం గౌడ్, లింగం,లక్ష్మి నారాయణ,కొర్వి రాములు, వసంత్ కుమార్, అవారి శేఖర్, సమీ, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్,హంజద్, భానీ, నిఖిల్ తదితరులు పాల్గోన్నారు.

# అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అధునాతన సాంకేతిక విద్య

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30** :ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు అడ్వాన్స్డ్ టెక్నాలజీ హబ్ లుగా మారి అత్యాధునిక మౌలిక వసతులతో అధునాతన సాంకేతిక విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ వై.రమేష్,ఇతర అధికారులతో కలిసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...యువతకు అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నైపుణ్యతతో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీ సహకారం, ప్రముఖ ఇండస్ట్రీలో భగస్వామ్యంతో యువత భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో ఇండస్ట్రీ 4.0 మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 65 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లలో 11 వేల 132 సీట్లు అందుబాటులో ఉన్నాయని, వచ్చే విద్యా సంవత్సరంలో మరో 46 సెంటర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, యువత భవిష్యత్తు కోసం 5 వేలకోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా 111 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ టి.సుజాత, శిక్షణ అధికారులు దత్తాత్రి, శ్రీధర్, మనోహర్,సీనియర్ సహాయకులు రామస్వామి, ఎ.టి.ఓ.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీలలో జరిగే ప్రతి చర్య పర్యవేక్షణలో ఉండాలి

## తెలంగాణ రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకట స్వామి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30 :** టూరిజం ప్లాజా,బేగంపేట్డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మరియు నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆధ్వర్యంలో టూరిజం ప్లాజా, బేగంపేట్లో నిర్వహించిన "కెమికల్ మరియు పారామెడికల్ ఫ్యాక్టరీల భద్రతపై అవగాహన వర్క్‌షాప్"లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకట స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "ఫ్యాక్టరీలలో జరిగే ప్రతి చర్య పర్యవేక్షణలో ఉండాలి.రియాక్టర్లను ఎలా నిర్వహించాలో, ఎలాంటి నిబంధనలు పాటించాలో క్లియర్‌గా ఉండాలి. నియమ నిబంధనలు లేని రియాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలి,"అని స్పష్టం చేశారు."పరిశ్రమలలో పై స్థాయి నుండి వర్కర్ స్థాయివరకు సేఫ్టీ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది.ఇటీవల జరిగిన సిగాచి పరిశ్రమ ఘటనను అందరితోపాటు పరిశీలించాల్సిన సమయం ఇది,"అని పేర్కొన్నారు. "ఒక పరిశ్రమ అయినా, ఫార్మా కంపెనీ అయినా, సేఫ్టీ లైసెన్స్ కలిగి ఉండాలి. భద్రత ప్రమాణాలు పాటించకపోతే ఎలాంటి ప్రమాదాలు జరగొచ్చో ప్రజలకు అవగాహన వచ్చేసింది. ఇది ఇక తప్పనిసరి అంశంగా మారింది,అని మంత్రి అన్నారు.ప్రతి ఫ్యాక్టరీ చెక్‌లిస్ట్ మెంటేన్ చేయాలి. ఎక్కడ ఏ లోపాలు ఉన్నాయో ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలి,"అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీల శాఖ ఉన్నతాధికారులు, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ప్రతినిధులు, భద్రత నిపుణులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి జులై 31 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బండి లక్ష్మీనర్సు కూతురు హారిక ఇటీవల మరణించడంతో బుధవారం నాడు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని హారిక చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హారిక పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుచున్నారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. చిన్న వయసులోనే హారిక చనిపోవడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలించిందని, ఆవేదన వ్యక్తం చేశారు. మరియు సింగరేణి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన గోసు లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో జరిగిన దశదినకర్మకు హాజరైన మల్లి బాబు యాదవ్ కుమారుడు గోపి యాదవ్ ను, కుటుంబమును పరామర్శించి లక్ష్మయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ బండి లక్ష్మీ నర్సు, బండి ఉపేందర్, బండి ఎల్లయ్య, ధనియా కుల హనుమంతరావు చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు బత్తుల ఉపేందర్ బాదావత్ నాగరాజు పాటిబండ్ల ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, గుమ్మ సైదులు వెంకటకృష్ణ బట్టు గోపి, గోసి నాగయ్య, గోసి రమేష్ బంధుమిత్రులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# వానాకాలం పంటలను పరిశీలించిన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 30 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా : ఆందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండల పరిధిలోగల ఇసోజిపేట, గ్రామంలో ఏరువాక కేంద్రం సంగుపేట్ సమన్వయకర్త,( కోఆర్డినేటర్) శాస్త్రవేత్త విశ్వకర్మ, గ్రామంలో సాగు చేస్తున్న వర్షాకాలం పంటలను పరిశీలించారు, ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చు పురుగులు గల లక్షణాల గురించి, బృందం,, రైతులకు తెలియజేయడం జరిగింది, మరియు అధిక వర్షాల వల్ల పంటలలో ఆగి ఉన్న నీటిని తీసివేసి, కాలువలు ఏర్పాటు చేసుకొని, పంటకు ఎరువులు అందించాలని రైతులకు తెలియజేశారు,పత్తి పంటలో రసం పీల్చు పురుగులైన, పచ్చ దోమ, లద్దె పురుగు, గులాబీ రంగు పురుగు, మరియు తెల్ల దోమ, ఉనికిని గుర్తించడానికి, ఎకరాకు 4, లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు, ఈ పద్ధతుల ద్వారా పురుగుల యొక్క ఉనికిని గుర్తించి,పంటపై పురుగుల మందు పిచికారి చేసుకొనుటకు, ఆస్కారం ఉంటుందని చెప్పారు, ఈ కార్యక్రమంలో రైతులు, గొల్ల వెంకటేశం,మంగలి రాములు, మరియు ఏరువాక కేంద్రం వై.పి-2, రేఖా మనోజ్, వై,పే -టిఎస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు....

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com